నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
బుధవారం జులై 03, 2024
www.navatelangana.com



'ఇచ్చిన మెమోను రద్దు చేయాలి'

నవతెలంగాణ - ములుగు

అంగన్‌వాడీ టీచర్స్‌కు లక్ష, ఆయాలకు కేవలం రూ.50వేలు చెల్లించి రిటైర్మెంట్ చేస్తున్నామని, రేపటి నుంచి అంగన్‌వాడీ సెంటర్‌కు రావొద్దంటూ జారీ చేసిన మెమోను రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందరూ కలిసి మంగళవారం మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే భీష్మించుకొని కూర్చున్నారు. ఆ సమయంలో మంత్రి లేకపోయినా ఫోన్‌లో స్పందించి యూనియన్ నాయకులతో మాట్లాడారు. జారీ అయిన మెమో తనకు తెలియకుండా వచ్చిందని అన్నారు. తప్పనిసరిగా టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాకు రూ.లక్ష ఇచ్చి రిటైర్మెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో అంగన్‌వాడీలు ఐసిడిఎస్ డిడబ్ల్యూఓ స్వర్ణలత, కలెక్టర్ కార్యాల అధికారికి వినతిపత్రాలు ఇచ్చి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి దావుద్, రత్నం రాజేందర్ మాట్లాడారు. రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు 10వేల మంది పనిచేస్తున్నారని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని నిరవధిక సమ్మె చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్‌కు రూ.2 లక్షలు , హెల్పర్స్ కు రూ. లక్ష పెంచుతామని, పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈమేరకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం,డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు గఫూర్, రత్నం ప్రవీణ్, టి రవి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే సరోజన, కే సమ్మక్క, పద్మారాణి, ప్రేమ కుమారి, జమున రాణి, రేణుక, వెంకటరమణ, భాగ్యలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పై అభిప్రాయ సేకరణ

పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్

నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మండలంలోని రైతులతో అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఏటూర్‌నాగారం ఏడిఏ ఎస్ శ్రీధర్, తాసిల్దార్ రవీందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ హాజరై రైతు భరోసా కు సంబంధించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. కొందరు రైతులు మాట్లాడుతూ 10 ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, గ్రామాల్లో వెంచర్లు చేసిన వాటికి, ఖాళీగా ఉన్న భూములకు రైతు భరోసా సాయం అందించవద్దని సూచించారు. రైతు పులి నరసయ్య గౌడ్ మాట్లాడుతూ రైతులకు బోనస్ ఇవ్వాలని అన్నారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో అనర్హులకు ఇచ్చి ప్రజాధనాన్ని దుబారా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతు భరోసా పథకం తీసుకొచ్చి అర్హులకు న్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సంఘం కార్యదర్శి స్వాతి, పీఏసీఎస్ డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పోరిక చంద్రకాంత్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. అప్పయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ సునీత, హెచ్ఈ, ఎస్‌యుఓ, హెచ్ఎస్, పిహెచ్ఎన్, హెచ్ఎ, ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొన్నారు.

స్వచ్ఛత ప్రతి ఒక్కరి భాధ్యత:యమున

నవతెలంగాణ-మంగపేట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. స్వచ్చత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆసుపత్రి సిబ్బందితో కలిసి చుంచుపల్లి ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం యమున మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ స్వచ్చత డ్రైవ్ చేపట్టినట్టు తెలిపారు. ఆశ వర్కర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో మురుగు నీటి గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఇంటింటికి ఫీవర్ సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాంబాయి, ఆశాలు పాల్గొన్నారు.

' ప్రమాదాలను చాకచక్యంగా ఎదుర్కోవాలి'



నవతెలంగాణ-గోవిందరావుపేట

గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలను అధైర్య పడకుండా చాకచక్యంగా ఎదుర్కోవాలని ఎన్‌డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ భూపేంద్రకుమార్, ఏఎస్ఐ నరేంద్ర సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ప్రమాదాల నివారణ పట్ల మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా వరదలను ఎదుర్కొనే మార్గాలను అవలంబించే పద్ధతులను ప్రజలకు చూపించారు. గత సంవత్సరం వరదల్లో ఈ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కొట్టుకుపోయి మృతి చెందారన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం అన్ని రకాలుగా వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సజన్ కుమార్, ఎంపీఓ సాజిదా బేగం, అగ్నిమాపక శాఖ అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీఐగా జి రవీందర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-గోవిందరావుపేట

పస్రా పోలీస్ స్టేషన్ నూతన సీఐగా జి రవీందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వర్తించిన శంకర్ ములుగు పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా ఆస్థానంలో రవీందర్ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఈ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన రవీందర్ సీఐగా రావడం మండల ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఐ రవీందర్‌ను పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిఐ రవీందర్ కూడా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్‌ను కలిసి మొక్కను బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు.

యూనివర్సిటీ తప్పులకు విద్యార్థులను బలి చేస్తారా ?

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవతెలంగాణ-వరంగల్



యూనివర్సిటీ తప్పులకు విద్యార్థులను బలి చేస్తారా అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 700 మంది అల్లైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులతో కలిసి కాళోజీ నారాయణ రావు హెల్త్ యూని వర్సిటీని మంగళవారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ప్రవేశ అల్లైడ్ హెల్త్ సైన్స్ కోర్సును ప్రవేశపెట్టారని అన్నారు. కానీ, అరకొర వసతులు, తరగతిగదులు లేక, సరైన బోధనా సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. సిలబస్ కూడా పరీక్ష చివరలో అందించడంతో 97 శాతం మంది ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. వెంటనే హెల్త్ యూనివర్సిటీ వీసీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలన్నారు. ఏటా అకడమిక్ క్యాలెండర్ ప్రకటించి కేటాయించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కోరారు. విద్యార్థుల ఉత్తీర్ణత 50శాతం మార్కులు కాకుండా 40శాతంగా నిర్ణయించాలని అన్నారు. హాస్టల్ వసతి కల్పించి స్కాలర్షిప్ అందజేయాలన్నారు. అనంతరం రిజిస్ట్రార్‌ను విద్యార్థి ప్రతినిధుల బృందం కలిసి సమస్యలు వివరించారు. సానుకూలంగా స్పందించిన రిజిస్ట్రార్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని హామీనిచ్చారు. ప్రిన్సిపాల్స్‌తో అత్యవసర సమావేశం నిర్వహించి వారం లోపు సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీంతో విద్యార్థులు నిరసనను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్, హన్మకొండ, వరంగల్, హైదరాబాద్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, శ్రీకాంత్, చుక్క ప్రశాంత్, యారా ప్రశాంత్, లెనిన్, గువేరా అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు జస్వంత్, పరిమళ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

8న కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



గుడిసె వాసులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ఈనెల 8న ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తెలిపారు. మంగళవారం మండలంలోని పసరలో గుడిసెవాసుల ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా తుమ్మల వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. పస్రా నాగారం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 109/ఇ/1లో పేదలు గత రెండు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో ఎంపీ బలరాంనాయక్ పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలిచ్చి పక్కా ఇండ్లు కూడా నిర్మిస్తామని ఎన్నికల సభలో హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ భూమిని జూన్ 2022న అప్పటి కలెక్టర్, ఇన్చార్జి పీఓ కృష్ణ ఆదిత్య ఇది ప్రభుత్వ భూమి అంటూ ఆదేశాలిచ్చారని అన్నారు. దీని ఆధారంగా అక్రమ పట్టా చేసుకున్న పుల్యాల వసంత పట్టాను రద్దుచేసి గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి, పక్కా ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని గుడిసె వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, గ్రామ నాయకులు అంబాల పోశాలు, సోమ మల్లారెడ్డి, పల్లపు రాజు, అంబాల మురళి, రాజేశ్వరి, పాయం శారద మంచాల కవిత, గరుగు అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కన్నాయిగూడెం ఎంపీడీఓ కార్యాలయంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కను నాటి నీళ్ళు పోశారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించి మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోవు సీజన్‌లో పెద్ద ఎత్తున మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలలో గోదావరి నది వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారలమ్మ (తుపాకులగూడెం బ్యారేజ్) పై ఉంటుందన్నారు. స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి నది వరద నీటిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు.ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలంలో వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. వరదలు సంభవిస్తే వెంటనే లోతట్టు ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్ కు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గర్భిణులు, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించుటకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు త్వరలోనే ఏకరూప దుస్తులను అందజేస్తామన్నారు. కన్నాయిగూడెం మండలానికి కేటాయించిన బ్యాంక్ ప్రస్తుతం ఏటూర్ నాగారంలో ఉందని, కన్నాయిగూడెం మండలంలో ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని ప్రజలు తెలుపగా అనుకూలమైన భవనాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ తుపాకుల గూడెం బ్యారేజ్‌ను సందర్శించారు. బ్యారేజ్ కు 59 గేట్లు ఉన్నవని, కేపాసిటి 6.94 టి ఎంసి, ప్రస్తుతం 32 గేట్లు ఎత్తివేసినట్టు తెలిపారు. 0.76 టిఎంసి వాటర్ ఫ్లో అవుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. అనంతరం ముప్పనపల్లి గ్రామం లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనం పనులను పర్శిలించారు. కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సమ్మక్క, వైస్ ఎంపీపీ భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, తహసీల్దార్ సలీం, ఎంపీడీఓ అనిత, తదితర అధికారులు పాల్గొన్నారు.

రైతులకు తప్పని నీటి తిప్పలు



- వర్షాల రాక కోసం రైతన్నల ఎదురుచూపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అడపాదడపా వర్షాలు తప్పా వరుసగా వర్షాలు కురియకపోవడంతో రైతులు భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. గత ఏడాది జూన్‌లో డ్రైస్పెల్స్ ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఏడాది జూన్‌లో హన్మకొండ జిల్లాలో సగటున 13 రోజులు మాత్రమే వర్షాలు కురిసాయి. హన్మకొండ జిల్లాలో 14 మండలాల్లో 7 మండలాలు హసన్‌పసర్తి, హన్మకొండ, పరకాల, దామెర, ఆత్మకూరు, శాయంపేట, నడికూడలో సాధారణ వర్షపాతమే నమోదు కాగా, మరో 7 మండలాలు భీమదేవరపల్లి, వేలేర్, ఎల్కతుర్తి, కమలాపూర్, ధర్మసాగర్, కాజీపేట, ఐనవోలులో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. దాదాపు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మిగతా 5 జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. భారీ వర్షాలు కురిస్తే వరదతో చెరువులు, కుంటలు, మధ్యతరహా ప్రాజెక్టులకు నీరు చేరితే భూగర్భ జలాలు కూడా పెరిగి వానాకాలం సాగుకు వీలుంటుంది. గత ఏడాదితో పోల్చితే హన్మకొండ జిల్లాలో జూన్‌లో ఈసారి సాధారణ వర్షపాతానికి అనుగుణంగా వర్షపాతం నమోదైంది. జూన్‌లో సగటున 13 రోజులపాటు వర్షాలు కురిసాయి. వరంగల్, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. ఈసారి నైరుతి రుతుపవనాలు త్వరితగతిన రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించినా ఆమేర వర్షాపాతం నమోదు కాలేదు. దీంతో తో రైతులు మొలకెత్తిన మొక్కలను కాపాడుకోవడానికి నీటిని ఎత్తుకొచ్చి పోస్తున్న దుస్థితి నెలకొంది.

కేవలం 7రోజులు మాత్రమే...

గత ఏడాది జూన్‌లో కేవలం 7రోజులు మాత్రమే హన్మకొండ జిల్లాలో వర్షాలు కురిసాయి. సాధారణ వర్షపాతం 146.9 మిల్లీమీటర్లు కాగా, సగటున 41.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. -72 శాతం వర్షపాతం తక్కువగా నమోదు కావడం గమనార్హం. 10 మండలాల్లో అత్యల్ప వర్షపాతం నమోదైంది. మూడు మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదు కాగా, కేవలం వేలేర్ మండలంలో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మొత్తంగా 146.9మిమీ సాధారణ వర్షాపాతం, అధికంగా 197.5మి.మీ వర్షాపాతం నమోదు కాగా అధికంగా 34మి.మీ వర్షాపాతం అధికంగా నమోదు అయింది. తొలకరి వర్షాలకే విత్తులు విత్తిన రైతులు మొలకెత్తిన మొక్కలను పరిరక్షించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా మండలాల్లో భారీ వర్షాలు లేకపోవడంతో మొక్కలను కాపాడుకోవడానికి బిందెలతో నీళ్ల పోస్తున్న సన్నివేశాలు కనిపిస్తున్నాయి. బావులున్న రైతులు మోటర్లతో నీళ్ల పెట్టుకుంటున్న పరిస్థితి నెలకొంది. బావుల్లో నీళ్ల లేని రైతులు ఇతర రైతుల బావుల నుండి సాగునీరు పైపులు అమర్చుకొని మొక్కలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళ వారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ గొంది వాణిశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. స్థానిక తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ సుమనవాని మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మొదట విద్యుత్ శాఖ ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్ మాట్లాడుతూ ఈ వర్షాకాల సమయంలో రైతులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎల్బాక, పడిగాపురం, కొత్తెటివాయి, ఊరటం, జంపన్న వాగు పరిసర గ్రామాలో వర్షాకాలంలో సమస్య లేకుండా విద్యుత్తు లైన్లను పునరుద్ధరించినట్లు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్ మాట్లాడుతూ పంట సాగు వివరాలు ఏఈఓల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. విద్యాశాఖ నోడల్ అధికారి రేగ కేశవరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 65 పాఠశాలలు, 3,467మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు అందించినట్లు తెలిపారు. సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడీ టీచర్లను మూడు రోజులుగా శిక్షణ అందించినట్లు పేర్కొన్నారు. మూడు నాలుగు ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలకు ఏకరూప దుస్తులు పౌష్టికాహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలో 9 అంగన్వాడి టీచర్లు 15 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, త్వరలో భర్తీ చేయ నున్నట్లు పేర్కొన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి రణధీర్ మాట్లాడుతూ వ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల ప్రత్యేక అధికారి, డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ మండలంలో విద్య వైద్య ఆరోగ్య అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీల పదవీకాలం నేటితో ముగియనుండడంతో ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐబి డీఈ సదయ్య, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్, డిపిఎంఓ సంజీవరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్, కో ఆప్షన్ మెంబర్ కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, ఎంపిటిసిలు ఇర్సవడ్ల భవాని నారాయణ, మేడిశెట్టి జయమ్మ, నాలి సుమలత, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి



నవతెలంగాణ-నయీంనగర్

ఈనెల 4న భారత్‌బంద్ నిర్వహిస్తున్నట్లు ఈబంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు. హన్మకొండ రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు మాట్లాడుతూ దేశంలో మోదీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారని, పేపర్‌లీకులు, స్కామ్‌లు, పరీక్షల రద్దు ద్వారా దేశ ప్రతిష్టను అంతర్జాతీయంగా మంటకలిపారని విమర్శించారు. నీట్ పేపర్ లీకైందనే నిజాలను బీహార్ ఏర్పాటు చేసిన సిట్ తెల్చిందని , లీకైనట్లు నిందితులు అంగీకరించిన తర్వాత కూడా కేంద్రం విచారణ చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. కేవలం గ్రేస్‌స్కోర్ కార్డు రద్దు చేసి వారికి పరీక్ష నిర్వహించి దీని నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. నీట్‌పరీక్షతోపాటు నెట్,నెట్ సిఐఎస్‌సీఆర్ పరీక్షలు రద్దుచేశారంటేనే విద్యావిధానంపట్ల చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలల మూసివేతను నిరసనగా కేజీ నుండి పిజీ వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రసహాయ కార్యదర్శి డి.కిరణ్, జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్‌లు మాట్లడుతూ మన రాష్ట్రంలో కూడా నీట్ లీకేజీ వల్లన విద్యార్థుల ర్యాంకులు మారి గందరగోళం ఏర్పడిందని, అత్యున్నత వైద్యవిద్య అమ్మకానికి పెట్టారని విమర్శించారు. రాష్ట్రంలో కూడా ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులదందా నియంత్రణ చేయాలని, విద్యాసంస్థల బంద్ జయప్రదం చేసి సహకరించాలని కోరారు.

ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్, జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి, జశ్వంత్, మంద వికాస్, వివేక్, వెంకటేష్, అజయ్, వరప్రసాద్, పాష తదితరులు పాల్గొన్నారు.

'పింగిళి'లో గెస్ట్‌లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నయీంనగర్



పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాల (అటానమస్) వడ్డేపల్లి నందు 2024-25 విద్యా సంవత్సరంనకుగాను వివిధ సబ్జెక్టులలో అతిథి ఆధ్యాపక నియామకానికి ఈనెల 4న 12.30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపాడు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పింగిళి ప్రభుత్వ మహిళ కళాశాలలో బయోటెక్నాలజీలో 1, స్టాటిస్టిక్స్‌లో 1, అప్లైడ్ న్యూట్రిషన్‌లో 1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ లో 2 ఖాళీలకు తాత్కాలికంగా అతిథి అధ్యాపకుల నియామకం కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఆసక్తి కలిగి ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో 4న ఉదయం 10.30 గంటల లోపు వచ్చి, సంబంధిత జిరాక్స్ సర్టిఫికెట్లతో దరఖాస్తు కళాశాలలో అందజేయాలన్నారు. దరఖాస్తుదారులు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ సబ్జెక్టులలో55శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం మార్కులతో పాటు నెట్/ స్లేట్/ పీహెచ్‌డీ అర్హతతో పాటుసర్వీస్ సీనియారిటీ ఉన్నవారికి అనుభవం, అర్హతలను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఏపీఎం, సీఏలపై కలెక్టర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

భీమదేవరపల్లి డ్వాక్రా మహిళా సంఘాల్లో అక్రమాలకు పాల్పడుతున్న ఏపిఎం, సిఎలపై హనుమకొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు ఎస్‌హెచ్‌జీ సభ్యులు పచ్చ నూరి లత, పచునూరి సుశీల తెలిపారు. మహిళా సంఘాల్లో స్థానికంగా ఉండే మహిళలకు కాకుండా వేరే పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి ప్రాధాన్యతని స్తున్నారని అన్నారు. ఊళ్లో ఉన్న వారిని కాదని బంధు ప్రీతితో అనర్హులను చేర్చుకుంటున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నాటుసారా విక్రేతపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

నాటుసారా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు పరకాల ఎక్సైజ్ సీఐ తాతారావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన కోగీల లత ఇంట్లో మంగళవారం ఎక్సైజ్ పోలీసులు సోదాలు చేయగా 10 లీటర్ల నాటుసారా లభ్యం కాగా స్వాధీనం చేసుకొని ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం తహశీల్దార్ సుభాషిని ముందు బైండ్ ఓవర్ చేసినట్లు తెలిపారు. ఈ దాడులను హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి, రవీందర్, అఖిల్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

హనుమాన్ భక్తుల చందనాభిషేకం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మచ్చర్లయ్య గుట్ట వద్ద వెలసిన ఆంజనేయ స్వామి, గణపతి కాలభైరవ విగ్రహాలకు మంగళవారం హనుమాన్ భక్తులు అభిషేకాలు చేసి చందనం వేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గిద్దమారి సురేష్, మోరే రంజిత్, తట్ల రాజశేఖర్, చల్ల నాగరాజు, మహేందర్, వెంకటేష్, మహేష్, రామకష్ణ పాల్గొన్నారు.

నేడు పిఎసిఎస్‌లో మహాజనసభ

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బుధవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక మహాజనసభ నిర్వహించనున్నట్లు సీఈవో జి.రాజమోహన్ మంగళవారం తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్ అధ్యక్షతన జరిగే సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పాల్గొంటారని తెలిపారు. రైతు భరోసా పథకం పై పా లకవర్గ సభ్యులు, రైతుల అభిప్రాయాలను ఈ మహాజనసభలో సేకరిస్తారని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాజన సభను జయప్రదం చేయాలని రాజమోహన్ కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం జులై 03, 2024 www.navatelangana.com

జాప్యం చేయకుండా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్

నవతెలంగాణ-పర్వతగిరి



పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులను ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపి పి.రవీందర్ సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆయన సందర్శించారు. అనంతరం ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి సిబ్బందికి వాటిని పరిష్కరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్లో అన్ని రికార్డులను పరిశీలించి తగు సలహాలు సూచనలు చేశారు. కొత్త చట్టల గురించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆన్ లైన్ లో వచ్చే ఇబ్బందులు ఏమైనా ఉంటే అధికారులకు వెంటనే తెలియ పరచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై వెంకన్ననాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్టకు మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- ఆత్మకూర్ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు చెరువుకట్ట మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఐబీ అధికారులను ఆదేశించారు. మంగళవారంమండల కేంద్రంలోని చెరువుకట్ట కోతకుగురై ప్రమాదకరస్థితిలో ఉన్న విషయాన్ని 'నిర్లక్ష్యం నీడలో ఆత్మకూరు చెరువు' అనే శీర్షికతో 'నవతెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. ఈ వార్తపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి స్పందిస్తూ మంగళవారం ఐబీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుజాత, రైతులతో కలిసి చెరువును ఎమ్మెల్యే సందర్శించారు. సుమారు రెండు కిలోమీటర్ల పైగా ఉన్న చెరువు కట్టపై స్వయంగా నడిచి కోతకు గురైన కట్టను, దెబ్బతిన్న తూములను, మత్తడిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఐబీ అధికారులు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులపై పర్యవేక్షణ కొరవడిందని ఇదిసరైం కాదన్నారు. డీఈ వేణుగోపాల్, ఎఈ జ్యోతి రాణి, అధికారులు డ్యూటీలో పూర్తి వైఫల్యం కనబడుతోందని వారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న చెరువుల కాలువలపై ఐబీ డీఈ, ఏఈలకు పట్టు ఉండాలని అన్నారు. నిరంతరం చెరువులను తూములను పరిశీలించాలని సూచించారు. ఆత్మకూరు చెరువు మండలంలోని అతి పెద్దచెరువు అని ఈచెరువు కింద సుమారు 1000 ఎకరాలు పంటలు రైతులు సాగుచేస్తారని, ఆత్మకూర్, కామారం, చౌళ్ళపల్లి గ్రామాలతో పాటు అనేక గ్రామాల రైతుల పంటలకు ఉపయోగపడుతుందని, మత్స్య కార్మికులకు ఈ చెరువు జీవనాధారంగా ఉందన్నారు. గత ఏడాది నుండి చెరువుకట్ట కోతకుగురై ఉన్నదని గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చెరువు కట్ట మరమ్మతు మనులు సకాలంలో చేయకపోవడం వల్లె నేడు చిన్నవర్షానికి గండ్లుపడి తెగిపోయే పరిస్థితి వచ్చిందని ఏ మాత్రం నిర్లక్ష్యంచేసినా పంటలు దెబ్బతినడమే కాకుండా కామారంగ్రామంతోపాటు ఇతర గ్రామాలు కూడా మునిగి పోయే ప్రమాదం ఉంటుందన్నారు.

చెరువు కట్ట శాశ్వత పరిష్కారం కోసం అధికారులు నివేదికలు తయారుచేసి తనకు అందించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కార చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం అయినందున ఆత్మకూర్ చెరువుకట్టకు తాత్కాలిక మరమ్మతులు త్వరగా ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. హౌజుబుజుర్గు రైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో మాట్లాడుతూ కటాక్షపూర్ చెరువులో వృద్ధి కంపెనీ వారు ఇష్టారీతిన రాత్రింబవళ్ళ 5 మీటర్ల లోతు వరకుమట్టి తవ్వకాలు జరుపుతున్నారని దీంతో చెరువులో పెద్ద గుంతలు ఏర్పడి చేపలకు వేళ్ళే వారు ప్రమాదాలకు గురయ్యే అవకాశంఉందన్నారు. వెంటనే ఎమ్మెల్యే రేవూరి స్పందిస్తూ వెంటనే కటాక్షపూర్ చెరువును పరిశీలించాలని ఐబీ అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు గౌడ కులస్తులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గితా కార్మికులు పింఛన్లు, ఇన్సూరెన్స్, వంటి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. త్వరలో మీ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, సీఐ క్రాంతికుమార్, డీఈ వేణుగోపాల్, ఏఈ జ్యోతిరాణి, ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జెడ్పీటీసీ కక్కేర్ల రాధిక రాజు, మాజీ ఎంపీపీ బీరం సునందా సుధాకర్‌రెడ్డి, సోసైటి చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరికరాల వాసు, కిసాన్‌సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, మత్స్యశాఖ కమిటీ చైర్మన్ బయ్యు తిరుపతి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖాజా, అలువాల రవి, మాజీ సర్పంచ్లు షేక్ ఇమామ్, శ్యామెల్, సందీప్, షేక్ కాశిం ,ఎస్డి షరీఫ్ దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

సాగుభూములకే 'రైతుభరోసా' వర్తింప చేయాలి







నవతెలంగాణ-ధర్మసాగర్

రైతులు పండించే పంట భూములకు మాత్రమే రైతు భరోసాను వర్తింపచేయాలని, అదేవిధంగా పండించిన పంటకు బోనస్ ను ప్రకటించాలని ఉమ్మడి మండలాల రైతులు ప్రభుత్వానికి తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. రైతుబంధు అమలుపై రైతుల అభిప్రాయ వేదిక కార్యక్రమం పిఏసిఎస్ వైస్ చైర్మన్ యాదకుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పాల్గొని రైతుల అభిప్రాయ సేకరణను వారి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉమ్మడి మండలాల రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగుచేయని భూము లకు, గుట్టలకు, పుట్టలకు, వెంచర్లకు ఇలా అనేక రకాల పడావుగా ఉన్న భూములకు రైతు బంధు వర్తింపజేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమాలో చనచేసి ఈ కార్యక్రమం పెట్టినందుకు హర్షంవ్యక్తం చేశారు. పండించిన పంటకు 5 ఎకరాల నుండి 10 ఎకరాల వరకు రైతుభరోసా వర్తించే విధంగా ప్రభుత్వం చోరవ తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల అభిప్రాయ సేకరణ మేరకు తీసుకున్న ఈ కార్యక్రమం మీరు తెలిపిన వివరాలను ప్రకారం ప్రభుత్వానికి నివేదికను పంపిస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు రొండి రాజుయాదవ్, వనమాల, బొడ్డు శోభ, డైరెక్టర్లు బొడ్డులెనిన్, వీరేశం, రఘోత్తంరెడ్డి, రైతులు రాజిరెడ్డి, బండ భూపాల్‌రెడ్డి, బొడ్డు ప్రభుదాస్, గంగారపు శ్రీనివాస్, బొడ్డు శాంతిసాగర్‌లు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : రైతుల అభిప్రాయాలను బట్టే రైతు భరోసా పథకంపై ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని డీసీఓ నాగేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని హసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో పీఏసీఎస్ చైర్మెన్ బిల్ల ఉదయ్‌రెడ్డి అధ్యక్షతన రైతుభరోసా పథకంపై రైతుల సలహాలు, సూచనలు, అభిప్రాయాలపై సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హనుమకిఒండ జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు హాజరై రైతుల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు రైతు భరోసా పథకంపై తెలిపిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పీఏసీఎస్‌లో సభ్యత్వం తీసుకున్న ప్రతి రైతు ప్రభుత్వం పీఏసీఎస్‌ల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సంఘంతో పాటు రైతుల అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. పీఏసీఎస్ పరిధిలోని వివిద గ్రామాల నుంచి హాజరైన డైరెక్టర్లు, రైతులు తమ తమ అభిప్రాయాల ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనురాధ, పీఏసీఎస్ డైరెక్టర్లు వీసం కరుణాకర్ రెడ్డి, వెళ్లండి రమేష్, బండ రవీందర్‌రెడ్డి, మెట్టు జానకి, బుర్ర చేరాలు, చెంచు విజేందర్, సీఈవో శ్రీనివాస్‌రెడ్డి, నోడల్ అధికారి సత్యానందం, ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, మాజీ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, మారపల్లి రాం చంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

దామెర : చిన్న, సన్నకారు రైతులకు 5 ఎకరాల వరకే రైతుభరోసా పథకాన్ని ఇవ్వాలని మెజారిటీ రైతులు వ్యక్తం చేశారు. పెద్దాపూర్ సొసైటీ చైర్మన్ బొల్లు రాజు అధ్యక్షతన పిఎసిఎస్ ఆవరణలో ఊరుగొండలో జరిగిన సదస్సులో రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. నోడల్ ఆఫీసర్ సోమశేఖర్ మాట్లాడుతూ రైతులందరూ రైతు భరోసా పథకం పై తమ అభిప్రాయాన్ని తెలుపాలని కోరగా రైతులు 5 ఎకరాల వరకు మాత్రమే భూమి ఉన్న సన్న చిన్న కారు రైతులతోపాటు కౌలురైతులకు కూడా రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. అలాగే రైతులందరికీ సబ్సిడీతో కూడిన ఎరువులు వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ విత్తనాలు సైతం అందించాలని కూడా రైతులుకోరారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ సోమశేఖర్ మాట్లాడుతూ మీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు అన్ని అందుబాటులో ఉండే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, ఏఈఓ నాగరాణి, వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, సొసైటీ డైరెక్టర్లు పిఎసిఎస్ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నడికుడ: రాష్ట్రంలోని సహకార సంఘాల్లోని సభ్యులు, రైతుల మెజార్టీ అభిప్రాయమే రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని రైతుభరోసా ఆమోదం తెలుపుతుందని ఏవో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ మటీన్ సుల్తాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక మహాజనసభను సొసైటీ చైర్మన్ నల్లెలలింగమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.మండలంలోని కౌకొండ, సర్వాపూర్, ధర్మారం, నర్సక్కపల్లి, రాయపర్తి, వరికోల్, చౌటుపర్తి, పులిగిళ్ళ, నార్లాపూర్ రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వాలన్నారు.

ఈ సమావేశానికి పిఎసిఎస్ మాదారం సంఘ డైరెక్టర్లు రావుల విజేందర్ రెడ్డి, డైగ రాజు, కొమ్మిరాజారెడ్డి, బొట్ల వినయ్ కుమార్, వూర సతీష్ రావు, చెలుమల్ల సురేందర్‌రెడ్డి, దోమ ప్రమీల, రాజమ్మ, విజయ్, సమ్మిరెడ్డి, నడికుడ ఎంపిటిసి అప్పం చేరాలు, మాజీ సర్పంచ్ లు సాంబశివారెడ్డి, పాలకుర్తి సదానాథం, ఏఈఓ డబ్ల్యు రైతులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే రేవూరి పరామర్శ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని చౌళ్ళపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కంచె రవికుమార్ అనారోగ్యంతో ఎస్ఎస్ఆర్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మంగళవారం హాస్పిటల్ కు వెళ్ళి కంచే రవికుమార్‌ను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, నాయకులు ఉన్నారు.

ఇందిరాపార్కు దీక్షకు తరలిరావాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎస్సీ వర్గీరణ సమస్యను రాజకీయ పార్టీ తమ స్వార్థం కోసం వాడుకోవడాన్ని నిరసిస్తూ ఈనెల 7న హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే దీక్షకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్‌ఖన్నా పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ అంబేడ్కర్ జంక్షన్‌లో నిరసన దీక్ష కరపత్రాలను సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు సిలువేరు సుధాకర్, అంబాల చక్ర పాణి, జన్ను సంజీవ్, మాస్ ప్రవీణ్, గిన్నారాపు అనిల్, కుమార్, రాజశేఖర్, సతీష్, జన్ను కిరణ్, బోట్ల బన్నీ, హనంకొండ దిలీప్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేటలోని ఎస్సారెస్పీ కాల్వ కబ్జాదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు 32 మందికి నోటీసులు జారీచేయడంపై డివైఎఫ్ఐ, ఏబిఏస్ఎఫ్ నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సారెస్పీ కాలువ కబ్జాకు గురైందని గత నెల 24న గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కబ్జా చేసిన 32 మందికి నోటీసులు పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కబ్జాకు గురి చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఎస్సారెస్పీ కాల్వను సరిచేసి రైతులకు సాగునీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, నాయకులు మారపల్లి సుధీర్ రమేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బీజేవైఎం నాయకులు తీగల భరత్‌గౌడ్, గాజా శ్యాంసుందర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సదానందంకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజ వెంకటేష్, ఏరుకొండ సాంబరాజు, రాజేందర్, సాంబరాజు, శ్రావణ్ పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే అధికారులపై చర్యలు తప్పవు : ఎమ్మెల్యే కడియం

- టీఎస్ఆర్‌జేసీ, కేజీబీవీ పాఠశాలల ఆకస్మిక తనిఖీ
- 46 మందికి కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ
- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీ, కో-ఆప్షన్, ఎంపీటీసీలకు సన్మానం

నవతెలంగాణ-వేలేరు

అవినీతికి పాల్పడే అధికారులపై చర్యలు తప్పవని జాగ్రత్తగా ఉండాలని, నీతి నిజాయితీ సమయపాలన పాటించే అధికారులను తన కుటుంబ సభ్యులుగా కాపాడుకుంటానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కోమి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీహరి హాజరై 46 మంది కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని టీఎస్ఆర్‌జెసి, కేజీబీవీ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, వంటగదులను, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలోని వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలోని బియ్యం, ఇతర సరుకులను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సంబంధిత వర్కర్లకు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులను వెంటనే ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. కస్తూరిభా గాంధీ పాఠశాలలో సరిపడా గ్రౌండ్ లేనందున సరిపడా భూమినిసేకరించి కొనుగోలు చేయాలనీ అలాగే గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు.



మిషన్ భగీరథ పథకం ద్వారా పాఠశాలలకు తాగునీరు అం దించడంతో పాటు ఆర్‌ఓప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సరిపడా నీరు అందుబాటులో ఉండే విధంగా అదనపు బోర్ వెల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు. తహశీల్దార్, ఎంపీడీవో, సీఐలు ప్రతీ వారం పాఠశాలలను తనిఖీ చేయాలనీ, అలాగే పాఠశాల పరిసరాలలో ఆడపిల్లలకు ఇబ్బంది కలిగే విధంగా పోకిరిలు, ఆకతాయిలు అల్లర్లు చేయకుండా, అనైతిక చర్యలకు పాలకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలాల పరిసరాల్లో అల్లరిమూకలు తిరిగినట్లు తెలిస్తే ముందుగా పోలీస్ అధికారులపై, పాఠశాల సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు, అధికారులకు కోరారు. ఎంపిడిఓ కార్యాలయం ముందు వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలను నాటారు.



అనంతరం ఎంపీపీ కే సిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మండలంలో విద్య, వైద్యం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి లేదని ఇన్చార్జి వైద్యాధికారితో పీహెచ్‌సీ నడుస్తుందన్న జెడ్పీటీసీ చాడ సరిత విషయాన్ని తెలుపడంతో అక్కడికక్కడే డిఎంఅండ్‌హెచ్‌ఓతో చరవానిలో మాట్లాడి మండల కేంద్రం వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పూర్తిస్థాయి వైద్యాధికారిని నియమించాలన్నారు. సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. మండల కేంద్రం వేలేరు నుండి శాలపల్లి, పీచర గ్రామాల మీదుగా కొమ్ము గుట్ట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం త్వరలో చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. మండల కార్యాలయాలకు మండల కార్యాలయాల కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తానన్నారు. మండల సాగునీటి అవసరానికి గత ప్రభుత్వంలోనే రూ.104కోట్లతో ఎత్తిపోతల పథకం మంజూరైందని దాని పనులు సంవత్సరంలోగా పూర్తిచేసి గోదావరి జలాలను సాగునీటికి ఉపయోగించే విధంగా పనులు చేస్తానన్నారు. వేలేరు మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

అనంతరం ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో పదవీకాలం ముగుస్తున్న ఎంపీపీ సమ్మిరెడ్డి, జడ్పిటిసి చాడ సరిత, వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్, కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జానీ, ఎంపీటీసీ సభ్యులు జల్తారు సంపత్, బత్తుల జ్యోతి, బానోత్ విజయలక్ష్మి, చెప్యాల బుచ్చమ్మ, ఇట్టబోయిన సంధ్య, బాల్నే వెంకటేశ్వర్లులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.

చేసిన పనులకు నిధులు రాలేదు : ఎంపీటీసీలు

ఎంపీటీసీ సభ్యులకు ఇదే చివరి మండల సర్వసభ్య సమావేశం కావడంతో తమ పదవీకాలంలో తమకు పనులు కేటాయించకుండా చేసిన పనులకు డబ్బులు రాక ఇబ్బందులు పడ్డామని తెలుపుతూ వేలేరు మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేయలేకపోయామని ఎంపీటీసీలు జల్తారు సంపత్, చెప్యాల బుచ్చమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ సభ్యులు బత్తుల జ్యోతి ఇట్టబోయిన సంధ్య, బాల్న వెంకటేశ్వర్లు కోఆప్షన్ సభ్యులు జానీ, వైస్ ఎంపీపీ అంగోత్ సంపత్ తమ పరిధిలో కొన్ని పనులు చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. బత్తుల జ్యోతి తన భర్త మరణాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. జెడ్పిటిసి చాడ సరిత మాట్లాడుతూ మండలంలో ఒక కోటి రూపాయల పనిచేశానని సంతప్తి వ్యక్తం చేశారు. తమ పదవి కాలంలో సహకరించిన అధికారులకు ఎంపిపి, జెడ్పిటిసి, ఎంపిటిసిలు కృత్షతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మండల వ్యవసాయ అధికారి తుల్చారు పద్మ, పశు వైద్యాధికారి రణధీర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి అప్పన వెంకటేశ్వర్లు, తదితర మండల అధికారులు, కార్యాలయాల సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చెల్పూర్ పీహెచ్‌సీని డీఎంహెచ్‌ఓ తనిఖీ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ పీహెచ్‌సీని మంగళవారం డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు దోమలు, ఈగలు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సబ్ సెంటర్ల పరిధి గ్రామాల ప్రజలకు ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలన్నారు.

ఎమ్మెల్యే జీఎస్ఆర్‌ను కలిసిన డీఈఓ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును మంగళవారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో నూతన డీఈఓ ముద్దమల్ల రాజేందర్ మర్యాదపూర్వం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... విద్యా వ్యవస్థలో మార్పులు కలిగేలా సమన్వయంతో పనిచేస్తామన్నారు. విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ లక్ష్మణ్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ టెక్నికల్ పర్సన్ మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సర్వ సభ్య సమావేశం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సహకార శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సంఘం అధ్యక్షులు సల్ల తిరుపతయ్య అధ్యక్షతన జిల్లా సహకార అధికారి డి శైలజ ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసాపై ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. సంఘం కార్యవర్గ సభ్యులు, సభ్యులు ఎంపీపీ బి రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు ధర్మేంద్ర, రచనలు, సీఈఓ కుమ్మరి రాజబాబు, పలిమెల, మహాదేవపూర్ మండల రైతులు పాల్గొని రైతు భరోసాపై పలు సూచనలు, అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో మంగళవారం స్థానిక గీతా కార్మికుల ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. చింతలపల్లి, చిట్యాల గ్రామాలకు చెందిన గీతా కార్మికులు బోనాల జాతర పండుగ సందర్భంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్ర గీత కార్మికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా అభివృద్ధి పనులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండలంలోని రుద్రారం గ్రామంలో కొన్ని రోజులుగా అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయ ని మండల వైస్ ఎంపీపీ బడితేల స్వరూప రాజయ్య తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో వేముల చంద్రమోహన్ ఇంటి నుండి కొమ్మెర రమణ చారి షాప్ వరకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ద్వారా మంజూరైన రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు, దుద్దిళ్ల వాడకు తాగునీటి సమస్య పరిష్కారానికి నూతనంగా బోర్ వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఏఈ రవి కుమార్, గ్రామ పంచాయితీ కార్యదర్శి సాయి చరణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌చార్జి అధ్యక్షుడు చంద్రగిరి సంపత్, వేముల చంద్ర మోహన్, కొమ్మెరా స్వామి, అల్లాడి సురేష్, రమేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తప్పవు : తహసీల్దార్

నవతెలంగాణ-రేగొండ

చెరువు శిఖం భూమిని ఎవరైనా అక్రమించినా, కబ్జా చేసినా చర్యలు తప్పవని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి అన్నారు. మంగళవారం రేగొండ గ్రామ శివారు సర్వేనెంబర్ 20 దామెర చెరువు శిఖంలో బాగిర్థిపేటకు వెళ్లే దారికిరువైపులా మొరం పోసి కొందరు వ్యక్తులు శిఖం భూమి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం భూమిలో ఎలాంటి కట్టడాలు చేపట్టినా తొలగించి, వారిపె చర్యలు తీసుకుంటామని అన్నారు.

డీఈఓకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ముద్దమల్ల రాజేందర్‌ను మంగళవారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా తరపున సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుల సమస్యలు, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, ప్రతి పాఠశాలలో స్కావెంజర్ నియామకాలు చేపట్టాలని కోరారు. కలెక్టర్ ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఒంటేరు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రవీందర్‌రెడ్డి, కోశాధికారి కొడపాక రఘుపతి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రమేష్, శైలజ అశోక్, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే కేటీపీపీ మొదటి స్థానం

• అధికారుల సంబరాలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం లోని చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ) విద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం కేటీపీపీ సీఈ సిద్దయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఈ సిద్దయ్య మాట్లాడుతూ... చరిత్రలో 200 రోజులు నిర్విరామంగా ఉత్పత్తి చేసిన కేటీపీపీ తెలంగాణ రాష్ట్రం లో మొదటి స్థానంలో నిలవడం ఉద్యోగుల కృషి ఫలితమే అన్నారు. కేటీపీపీ రెండవ దశ 600మెగావాట్ల యూనిట్ 200 రోజులు నిర్విరామంగా విద్యుత్ ఉత్పత్తిని సాధించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేటీపీపీని మొదటి స్థానంలో నిలబెట్టడంలో భాగస్వామ్యులైన అధికారులు, ఇంజినీర్లు, అకౌంట్స్, ఫైర్ సెక్యూరిటీ స్టాఫ్, ఓఅండ్ఎం, ఆర్టిజన్ కార్మికులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండవ దశ సూపరింటెండింగ్ ఇంజినీర్ ప్రకాష్‌ను అభినందించారు. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించాలని అన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు, అధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు కార్మికులు, అర్టిజన్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకుల వేలం విరమించుకోవాలి : వామపక్ష పార్టీలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంను విరమించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక కొమురయ్య భవన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ, బ్లాకుల వేలం నిలిపివేయాలని కోరారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే 60 సింగరేణి బ్లాకులను వేలం వేయడానికి ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శ్రావనపల్లి ఓసీని వేలం వేయడానికి సిద్ధపడిందని అన్నారు. ప్రైవేటీకరణ సింగరేణి మనుగడకు గొడ్డలి పెట్టు లాంటిదని అన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణతో అనేకమంది ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడతారని అన్నారు. ఉత్తర తెలంగాణకే గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. బొగ్గు గనుల ప్రైవేటు కరణ చేయనని చెప్పి వేలం వేయడానికి సిద్ధపడిందని వివరించారు. రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నా కూడా ప్రైవేటీకరణ అడ్డుకోవడం లేదని విమర్శించారు. జులై 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాలని వాపక్షాల రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయ



ని అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద వాపక్ష పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాపక్ష పార్టీ నాయకులు క్యాతరాజ్ సతీష్, నేరెళ్ల ఆజోసెఫ్,

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో రైతు వేదికలో పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు అధ్యక్షతన నిర్వహించిన రైతుల మహాజన సభకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, రుణమాఫీ అమలు జరుగుతుందని ఆగస్టు



15 లోపు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తుండటమే రైతు ప్రభుత్వానికి గొప్ప నిదర్శనమన్నారు. ఐదెకరాల నుండి పదెకరాల లోపు భూమి కలిగి ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుండి రైతు భరోసా పథకం అందేలా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడాలని అన్నారు. సాగు చేసుకునే రైతులతో పాటు కౌలు రైతులకు సహాయం చేసి, రైతు బీమా కొనసాగించేలా చూడాలని కోరారు. తమ సూచనలన్నింటినీ ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఓ శైలజ, తహసీల్దార్ సునిత, ఎంపీడీఓ హుస్సేన్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు ఉద్యమకారుల ఫోరం వినతి పత్రం



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీ రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణకు మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఆయూబోద్దీన్ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజాప్రతినిధుల మద్దతు కూడగట్టేందుకు ఉద్యమకారుల ఫోరం కార్యాచరణలో భాగంగా వినతిపత్రాలు సమర్పించామన్నారు. ఉద్యమకారులను స్వాతంత్ర్య సమర యోధులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రటరీ కలికోట దేవేందర్, సీనియర్ ఉద్యమకారులు ఆన్కారి ప్రభాకర్, అక్రమోద్దీన్, పిడుగు సమ్మయ్య, రహిమత్ ఖాన్ ,జనగామ పోచం, కేదారి ప్రవీణ్ కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

• కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాజ్యాంగం, రిజర్వేషన్ల పరిరక్షణ, దళిత హక్కుల సాధన కోసం కేవీపీఎస్ కృషి చేస్తున్నదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్, మంద సంపత్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్మిక భవన్‌లో సంఘం సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరూరి కుమార్ హాజరై కుల సమస్య పరిష్కార మార్గాలు అనే అంశంపై బోధించారు. రాజ్యాంగ



రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ దళిత హక్కుల సాధనకు నేడు, రేపు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని మతోన్మాద బీజేపీ పాలనలో దళితుల పట్ల వివక్ష చూపుతోందన్నారు. దళితులపై దౌర్జన్యాలు, దాడులు పెరిగాయని, రాజ్యాంగ రద్దుకు అనేక కుట్రలు చేసిందని, దేశ ప్రజలు తిప్పికొట్టడంతో వెనక్కి తగ్గిందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతోందని, తద్వారా రిజర్వేషన్లను తుంగలో తొక్కి సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్నారని అన్నారు. అన్ని రకాల అసమానతలు అంతం చేయడానికి కేవీపీఎస్ నిరంతరం శ్రమిస్తుందని అన్నారు బీజేపీ పాలనలో దళితులు, మహిళలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. మతోన్మాదుల వల్ల దేశ సమైఖ్యతకు భంగం కలుగుతుందని అని, హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద కుమార్, జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, జిల్లా అధ్యక్షులు ఇసునం మహేందర్ ఉపాధ్యక్షులు అత్కూరు శ్రీధర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

జులై 4న విద్యా సంస్థల బంద్ : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జులై 4న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక రావినారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్ చేపడుతున్నామన్నారు. నెట్, నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. టిఐఎస్ఎస్ ముంబై, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అంచివేత చర్యలను ఆపాలని అన్నారు. పాఠశాలల మూసివేతను ఆపేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాతంగి దిలీప్, ఇందారపు అరవింద్, విష్ణు, చల్లూరి రక్షిత, రేవెల్లి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి : పూల్‌సింగ్‌నాయక్

నవతెలంగాణ-మహాదేవపూర్

భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్, పలిమెల మండలాల్లో టీఎస్ఎండీసీ ద్వారా నిర్వహిస్తున్న ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అక్రమాలను కట్టడి చేసేందుకు చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేయాలని లంబాడి హక్కు పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. ఆయా రీచుల ద్వారా వే బిల్లుల రీ సైక్లింగ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని



అన్నారు. గతంలో ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి కొంతకాలానికి వాటిని తొలగించారని అన్నారు. దీంతో ఇసుక అక్రమ రవాణా తీవ్రంగా పెరిపోయిం దని అన్నారు. దీనిని అరికట్టేందుకు రుద్రారం క్రాస్ రెడ్ సమీపంలో, సోమన్ పల్లి బ్రిడ్జి వద్ద చెక్ పో స్టులను ఏర్పాటు చేయాలని కోరారు. సీసీ కెమె రాల ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. ఇసుక అక్ర మ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం మహాదేవపూర్ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి వైద్యుల పనితీరు, వైద్య సేవలపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర రావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి లోని ఆపరేషన్ థియేటర్, డయాలిసిస్ సెంటర్, ఓపీ విభాగాన్ని పరిశీలించారు. వైద్య పరికరాలు, మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా



ఉండేలా నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. ఆస్పత్రి ప్రాంగణంలోని ఖాళీ ప్రదేశంలో పండ్లు, పూల మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండలంలోని మెట్ పల్లి, ఎస్సి కాలనిలో మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలిం చి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని, గర్భిణులకు అందించే పోషక పదార్థాలను పరిశీలించారు. బాలింతలకు బాలామృతం ప్యాకెట్స్ అందించారు. కాళేశ్వరం నుండి కుంట్లమ్ గ్రామానికి వెళ్లే రహదారి పరిశీలించి మరమ్మతు పనులకు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. రేపు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉన్నందున చేపట్టే కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మండలంలోని కాళేశ్వరం, మెట్‌పల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించి లబ్ధిదారుల వివరాలను అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రీస్కూల్‌లో భాగంగా నిర్వహిస్తున్న టైం టేబుల్ విద్యా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ వివరాలు పరిశీలించారు. అనంతరం మెట్‌పల్లి, ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మత్తు పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎంపీపీ రాణి బాయ్, అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గ య్య, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమతా నాగరాజు హాస్పిటల్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఈఈ దిలీప్, తహసీల్దార్ ప్రహలాద్ రాథోడ్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డీఈ సాయిలు, ఏఈ రవీందర్, మహాదేవపూర్ సీడీపీఓ, రాధిక, ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఉన్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-రేగొండ

ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మండల ఇన్‌చార్జి నోముల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ బట్టు శ్రీనివాస్ అధ్యక్షత న జరిగింది. ముఖ్యఅతిథిగా నోముల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. ఈనెల 5న ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక జరగ నుందని అన్నారు. 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంలో ఎన్నో విజయాలు సాధించినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం నిరంతరం శ్రమించినట్టు చెప్పారు. వర్గీకరణ సాధనలో చివరి దశకు వచ్చి విజయం సాధించుకోబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు జూపాక అశోక్ ఈర్ల సదానందం జూపాక మొగిలి పులియాల రాంబాబు, ఈర్ల చిన్న సదానందం, ఈర్ల కుమార్, అరికెళ్ల మహేందర్ జైరుపోతుల మహేష్, మిద్దపాక శివ, పుల్యాల రజనీకాంత్, మిద్దపాక కుమారు, పులియాల రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతు భరోసాపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-జఫర్‌గఢ్

రైతు భరోసా, రైతుబంధు పథకంపై మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక సమావేశాన్ని పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. మండలంలోని రైతులతో అందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోగల రైతులతో రైతు భరోసా, రైతుబంధుపై అభిప్రాయ సేకరణ నిర్వహించారు. రైతులు చెప్పిన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు పారు పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు రైతు భరోసాపై సూచనలు చేశారు. రైతులు అందరూ వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏపీపీ సుదర్శన్. జడ్పీటీసీ పులివెందుల బేబీ శ్రీనివాస్, జనగామ జిల్లా సహకార జిల్లా అధికారి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్, డైరెక్టర్లు కొత్త సాంబరాజు, గడ్డం రాజు, నాగరాజు, సిబ్బంది భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులుగా రాంబాబు




నవతెలంగాణ-పాలకుర్తి

ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షునిగా రాపోలు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గజ్జి రాజులను ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మండల కమిటీ సమావేశంలో మండల గౌరవాధ్యక్షులుగా ఎడవల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షునిగా గుడికందుల నరేష్, సహాయ కార్యదర్శిగా చిన్నబోయిన అశోక్, కోశాధికారిగా చిలుమల బాబు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో, రాపోలు లక్ష్మణ్, జీడి సంజయ్ బొమ్మగాని ప్రదీప్, వర్ధమాన్ శ్రీనివాస్, మహేష్, సంతోష్, మహేందర్, సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సులాబ్ కాంప్లెక్స్‌కై స్థలాల పరిశీలన..



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడంతో ఇక్కడి ప్రజలు ప్రయాణికులు, అలాగే ప్రతివారం నిర్వహించే సంతకు వచ్చే వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించే కార్యక్రమం డిపిఓ అనిల్ కుమార్ చేపట్టారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఎంపీడీవోతో కలసి స్థలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సులాబ్ కాంప్లెక్స్ ఎక్కడ నిర్మించాలో ఇక్కడి ప్రజలు ముఖ్య నాయకులు తెలియజేసినచో అక్కడే నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. ఈసందర్భంగా చౌరస్తాలోని హమాలీ గుడిసెను తొలగించి అక్కడ నిర్మిస్తే ఎలా ఉంటదని పలువురితో చర్చించారు, అలాగే గతంలో ఇక్కడి నాయకులు తీర్మానం చేసి పంపించిన స్థలం హై స్కూల్ పక్కన ఉన్న స్థలంలో నిర్మించాలా దానిపై స్పష్టత రాకపోవడంతో గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించి ప్రజాభిప్రాయం సేకరించి నిర్ణయం తీసుకోవాలని కొందరు నాయకులు సూచించారు. దానికి డిపిఓ అనిల్ కుమార్ మీరు కూర్చొని హమాలీ కార్మికులతో మాట్లాడి అక్కడినుండి వారిని ఒప్పించి నిర్మించమంటే నిర్మిస్తాం, లేదా హై స్కూల్ పక్కన నిర్మించమన్న నిర్మిస్తామని అక్కడికి వచ్చిన నాయకులతో చెప్పారు. ఈవిషయంపై ఇక్కడి నాయకుల మధ్య ఎంతవరకు అవగాహన కుదురుతుందో చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ నిర్మించి ప్రజల అవసరాలు తీర్చే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

17వ వార్డులో.. సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ 17వ వార్డులో మంగళవారం స్థానిక జూబ్లీ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో రూ.ఐదు లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆ వార్డు కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం వార్డు అధ్యక్షులు కమాలుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో కౌన్సిలర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో భాగంగా జనగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నేతత్వంలో జనగామ పట్టణంలో మార్పు మొదలైందన్నారు. గత నాలుగు సంవత్సరాలలో 17వ వార్డు లో ప్రజలకు అవసరమయ్యే ఏఒక్క పని కూడా చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో జనగామ నియోజకవర్గ ఇంచార్జి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిలు జనగామ నియోజకవర్గ అభివృద్ధికి రూ.125 కోట్లు ప్రత్యేక నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మంజూరు చేయించారని తెలిపారు. అందులో మన జనగామ పట్టణానికే రూ. 25 కోట్లు నిధులు కేటాయించారన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్నివార్డులలో ప్రజల కనీస అవసరాలు, మౌలిక వసతుల కొరకు, పట్టణ సుందరీకరణకు పాలనాపరమైన అనుమతులు కూడా మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే పనులు కూడా ప్రారంభమవుతాయన్నారు. అఅందుకే పట్టణంలో మార్పు మొదలైందని తెల్పుటకు సంతోసిస్తున్నామన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి

● ఎఐఎస్‌బీ అధ్వర్యంలో సంతకాల సేకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్



అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఎఐఎస్‌బీ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టడానికై ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకురావాలని, విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఎఐఎస్‌బీ ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐఎస్‌బీ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ నియంత్రించడానికి రాష్ట్రంలో ఫీజు నియంత్ర చట్టాన్ని తీసుకురావాలని విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు, ప్రవీణ్, రాజు, సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ రూరల్ ఎఈగా సత్తయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యుత్ శాఖ రూరల్ ఏఈగ బోయిని సత్తయ్య పదవి బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండల ఎఈగా పనిచేసిన సత్తయ్య బదిలీపై పాలకుర్తి రూరల్ ఏఈగా విద్యుత్ శాఖ అధికారులు నియమించారని విద్యుత్ శాఖ పాలకుర్తి ఏడీఈ బాలగంగాధర్ తిలక్ మంగళవారం తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన సత్తయ్యను విద్యుత్ శాఖ సిబ్బంది సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, రామకృష్ణల్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం



● బీఆర్ఎస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి
● కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
● స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి
● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుపడిందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన గ్రామాల వారీగా సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో 15 ఏళ్ల పాటు నియంత పాలన కొనసాగిందని, కమిషన్ల పాలన తప్ప సమస్యల పాలన అందించలేదని ఆరోపించారు. పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల పనులకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రిజర్వాయర్లను పూర్తి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. 15 ఏళ్ల పాటు రిజర్వాయర్ పనులపై దృష్టి పెట్టకపోవడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. దేవాదుల కాలువలను మరమ్మతులు చేయలేదని, కాలువలో చెట్లను తొలగించలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకి సాధ్యమన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసి, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, 2024 పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, కార్యకర్తలందరూ సమన్వయంతో ఐక్యమత్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, లావుడియా భాస్కర్ నాయక్, మాదాసు హరీష్ గౌడ్,బండిపెళ్లి మనమ్మ, బైకాని ఐలేష్, మాజీ సర్పంచ్‌లు పోగు శ్రీనివాస్ , మాచర్ల పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు లోనే శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 4న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

● నీట్ విద్యార్థుల సమస్యపై ప్రధాని మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు
● ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మభిక్షం

నవతెలంగాణ-జనగామ



నీట్ పేపర్ లీకేజీ సమస్యపై ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం విమర్శించారు. మంగళవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ధర్మభిక్షం పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల మంది విద్యార్థులు వారి భవిష్యత్తు చిక్కుల్లో పడిందని ఆవేదన చేందుతుంటే కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. భారత దేశ ప్రధానిగా మూడవసారి ఎన్నుకుంటే కనీసం ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులపై కూడా అదే చిన్న చూపు చూడడం విచారకరమన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరగడం, దీనిలో అధికారుల పాత్ర కూడా ఉందని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ నీట్ విద్యార్థులపై స్పందించకపోవడం ఏమాత్రం విద్యార్థులు సహించ బోరన్నారు. పదోవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ జరిగినపుడు బండి సంజయ్ విద్యార్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కానిప్రస్తుతం దేశం మొత్తం నీట్ సమస్య వినపడ్తున్న ఏమాత్రం కూడా సోయిలేనట్టు వ్యవహరిస్తున్న బండి సంజయ్‌కి తప్పకుండా విద్యార్థులు బుద్ధి చెప్తారన్నారు. ఎక్కడికి అక్కడ బండి సంజయ్‌ని అడ్డుకుంటామ ని ఆయన హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా మళ్లీ నిర్వహణ చేయాలన్నారు. ఎన్‌టీఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు . నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 4న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ప్రధానమంత్రి స్పందించకపోవడంపై నిరసిస్తూ ఈ నెల 4న నిర్వహించే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మాభిక్షం పిలుపునిచ్చారు. అందుకు విద్యార్థులు, మేధావులు, పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని ఉమా, జిల్లా సహాయ కార్యదర్శి యకాన్నరాథోడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ యునస్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్యా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులు పూర్తి కాకముందే కల్వర్టుల వద్ద కుంగులు..



● అధికారుల నిర్లక్ష్యంతోనే కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం..
● భారీ వర్షాలు కురిస్తే.. రహదారి పరిస్థితి ఏంటి..

నవతెలంగాణ-బచ్చన్నపేట

365-బి జాతీయ రహదారి పనులు పూర్తికాకముందే కల్వర్టుల వద్ద కుంగులు ఏర్పడుతున్నాయి. వివరాలలోకి వెళితే 365-బి జాతీయ రహదారి విస్తరణ పనులు జనగాం నుండి దుద్దెడ క్రాస్ రోడ్ వరకు కొనసాగుతున్నాయి. ఈ రహదారి గుండా ఉన్న కల్వర్టులను సంబంధిత గుత్తేదారులు పనులు చేస్తున్నారు. కల్వర్టు నిర్మాణం చేపడుతున్నప్పటికీ నాణ్యత లోపం కారణంతో అక్కడక్కడ నిర్మించిన కల్వర్టుల వద్ద కుంగడం మొదలయ్యాయి. సుమారుగా రూ.400 కోట్ల పైచిలుకు జాతీయ రహదారికి నిధులు కేటాయించినప్పటికీ కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంతో నాణ్యత లోపంతో రహదారిని నిర్మిస్తున్నారని, కల్వర్టుల వద్ద రహదారి కుంగిపోవడం నిదర్శనమనిచెప్పవచ్చు. అధికార నిర్లక్ష్యంతోనే కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని వాహన చోదకులు చెప్తున్నారు.

● కుంగిన కల్వర్టు..

మండలంలోని తమ్మడపల్లి గ్రామం దాటగానే ఓబుల్ కేశవాపూర్ స్టేజి రాకముందు నిర్మించిన కల్వర్టు వద్ద గత నాలుగు ఐదు రోజుల కింద మోస్తాదుగా కురిసిన వర్షానికే కుంగడంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తమ బావుల వద్దకు వెళ్లడానికి జాతీయ రహదారి పైనే వెళ్లి సమీపంలోని తమ బావుల వద్దకు చేరుకుంటామని ఈ క్రమంలో మేము వెళ్లే సమయానికి కల్వర్టు కుంగుతుందా అనే భయ ఆందోళనలతో రైతులు బిక్కుబిక్కుమని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది..

ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి

బెల్లంకొండ వెంకటేష్,
సీపీఎం మండల కార్యదర్శి



ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు పూర్తిస్థాయిలో పర్య వేక్షణ చేసి కాంట్రాక్టర్లు నాణ్యతతో కూడిన రహదారిని నిర్మించే విధంగా కృషి చేయాలన్నారు.

నేడు పాలకుర్తి, తొర్రూరు సొసైటీలలో..

● రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసాపై రైతుల నుండి అభిప్రాయాలను సేకరించేందుకు పాలకుర్తి, తొర్రూరు సొసైటీల ఆధ్వర్యంలో పాలకుర్తి, ఈరవెన్ను రైతు వేదికలలో అత్యవసర సర్వసభ్య సమావేశాలను ఏర్పాటు చేశామని పాలకుర్తి, తొర్రూర్ సొసైటీల చైర్మన్లు బొబ్బల అశోక్‌రెడ్డి, బోనే మైసిరెడ్డిలు తెలిపారు. మంగళవారం పాలకుర్తి, తొర్రూరు సొసైటీల సీఈఓ లు సత్యనారాయణ రెడ్డి, మాసంపల్లి రణధీర్‌లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకంలో రైతులకు ఎన్ని ఎకరాల వరకు అందించాలి, సాగు తో పాటు ఇతర భూములకు అందించాలా వద్దా అనే పలు అంశాలపై రైతుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పాలకుర్తి సొసైటీ పరిధిలో గ్రామాలన్నీ పాలకుర్తి రైతు వేదికలో, తొర్రూరు సొసైటీ పరిధిలో గ్రామాలన్నీ ఈరవెన్ను రైతు వేదికలో జరిగే అత్యవసర సర్వసభ్య సమావేశాల్లో రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. ఈసమావేశానికి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్‌తోపాటు జిల్లా అధికారులు, డివిజన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొంటారని తెలిపారు. రైతు భరోసాపై అత్యవసర సర్వసభ్య సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

రైతు భరోసాపై.. అభిప్రాయాల సేకరణ

నవతెలంగాణ-ఇనుగుర్తి



రైతు భరోసా పై అత్యవసర సర్వ సభ్య సమావేశం మండల కేంద్రంలోని చెట్ల ముప్పారం రైతు వేదికలో సీఎస్ శ్రీరామగిరి సొసైటీ చైర్మన్ గూండా వెంకన్న అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సమావేశంలో మం డలంలోని వివిధ ప్రాంతాల నుంచి రైతులు రైతు భరోసా పథకం పై అభిప్రాయ సేకరణలో వారి, వారి సలహాలను అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆయా రైతుల అభిప్రాయ సేకరణను సొసైటీ సిబ్బంది మినిట్స్ లో నమోదు చేశారు. ముఖ్యంగా ఐదు ఎకరాల లోపు రైతులకు మాత్రమే రైతు భరోసా, రైతుబంధు కార్యక్రమాన్ని అమలు చేయాలని, భూస్వాములకు ఎక్కువ విస్తీర్ణం కలిగిన వారికి రైతుబంధు, రైతు భరోసాను నిలిపివేయాలని మెజారిటీ రైతులు సమావేశంలో అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుబంధు నగదును రెట్టింపు చేయాలని, సరైన కాలంలో డబ్బులు రైతు ఖాతాలో వేయాలని అభిప్రాయాలను వ్యక్త పరిచారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈసమావేశంలో సుమారు 120 మందికి పైగా రైతులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పట్టా రుణమాఫీ రూ.రెండు లక్షలు సకాలంలో త్వరగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేదిక ద్వారా తెలియజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సంచల కారు శోభన్ బాబు, నెల్లికుదురు ఏవో రవీందర్ రెడ్డి, జిల్లా సహకార రిజిస్ట్రార్ శ్రీను బాబు, ఏఈఓ మోజాయిద్దీన్, వైస్ చైర్మన్ బొజ్యా, డైరెక్టర్లు నరసయ్య, దేవేందర్, శంకర్, శేఖర్, కమలమ్మ, లచ్చు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

● తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- నర్మెట్ట

నిరుద్యోగల సమస్యలు పరిష్కారించాలని మంగళ వారం నర్మెట్ట మండల తహసీల్దార్ బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ధరావత్ రాజునాయక్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్ లలో అదనంగా పోస్టులను పెంచాలని, 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా చేసి నూతన తేదీలను ప్రకటించాలని, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతంరిజర్వేషన్ కేటాయించాలని, బిపోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవోనెం 46ను వెంటనే రద్దు చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. త్వరగా నిరుద్యోగ సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సొక్కమ్ అనిల్‌కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ విజయ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు ధరావత్ వినోద్, మండల కార్యదర్శి మెతుకు సిద్దులు, దళిత మోర్చ మండల అధ్యక్షులు కుంటి కొమురెల్లి, బూత్ అధ్యక్షులు ముదికొండ ప్రభాకర్, పాతూరి నారాయణరెడ్డి, కిరణ్, సుధాకర్, శివ, బానోత్ మహేష్, బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు వీడ్కోలు కార్యక్రమం: ఎంపీడీవో

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రాదేశిక వర్గ సభ్యులు, మండల ప్రాదేశిక వర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్ల ఐదు సంవత్సరముల పదవి కాలము పూర్తి అయినందున మండల ప్రజాపరిషత్ బచ్చన్నపేట కార్యాలయం యందు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నేడు(బుధవారం) ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో రఘురామకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సభ్యులకు అధికారుల సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధి కొరకు పాటుపడినట్లు తెలిపారు. కావున సభ్యులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

అనారోగ్యంతో కళాకారుడు డప్పు రవి మృతి



● నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామానికి చెందిన నర్సింగ రవి అలియాస్(డప్పు రవి)పరమపదించారు. నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కొయ్యడ రామలింగం, జిల్లా నాయకులు దామెర నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, గజ్జల చంద్రయ్య, ఎనగందుల భాస్కర్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు ఎడ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలమ్మ భౌతిక కాయానికి నివాళులు



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు, నరేష్‌ల తల్లి ఉప్పలమ్మ మృతిచెందగా వారి భౌతిక కాయానిక రజక వత్తిదారుల సంఘం నాయకులు పూలమాల వేసి నివాళు అర్పించారు. జనగామ జిల్లా రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు, మైలారం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్‌లతోపాటు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపర్తి రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, మండల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజు పాపయ్య, గుమ్మడి రాజా శంకరయ్య, కొమురయ్య, గుమ్మడి రాజు భిక్షం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి:ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండలం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం స్థానిక కార్యాల యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పట్ల మధు హాజరై మాట్లాడుతూ.. కొరివి మండలంలో చాలా పాఠశాలల్లో మూత్రశాలలు లేక విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దానితోపాటు ఇప్పటి వరకు చాలా పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేయలేదని తెలిపారు. చాలా ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరిన వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని వాపోయారు. మన ఊరు మనబడి పథకం కింద ఎంపికైన పాఠశాలలో కూడా నాసిరకంగా పనులు జరుగుతున్నాయన్నారు. కావున జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి కొరివి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతి బస్సు ఎస్ఎఫ్ఐ కొరియర్ మండల అధ్యక్షులు వీరేందర్ నాయకులు శరత్, గణేష్, మహేష్‌లు పాల్గొన్నారు.

ఈనెల 4న దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



అమరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఖమ్మంలో ఈనెల 4 నిర్వహించే సదస్సును ప్రతి ఒక్కరు విజయ వంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఆలకుంట్ల సాయన్న, తూర్పు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్నలు అన్నారు. మండల కేంద్రంలో సంబంధిత వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నాగలి శ్రీనుపల్లె, రమేష్, బుద్ధ సత్తయ్య, బద్దె మల్లయ్య, ఎస్కే బాబా, శ్రీరామ వీరయ్య, మూరగుండ్ల ఎల్లయ్య, శ్రీరామ వెంకన్న,ఎస్కే పాషా, ఎస్కే రహీం, తుప్పరి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

విప్లవకవి చేరబండరాజుకు నివాళులు

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలుగు సాహిత్యంలో తన కంటూ ప్రత్యేక ముద్రను ఏర్పాటు చేసుకున్న ప్రముఖ విప్లవ కవి చేరబండరాజుకు జోహార్లు అని సిపిఐ (ఎంఎల్)సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చేరబండరాజు 42వ వర్ధంతిలి సందర్భంగా ఆయన చిత్ర పటానికి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు బడా పెట్టుబడిదారులు, అశేషాలుగా మిగిలి ఉన్న భూస్వాములు దేశ ప్రజలను జలగల్లా పట్టిపిడిస్తూన్న నేటి తరుణంలో చరబండలో రాజు లాంటి యువతరాన్ని మేల్కొల్పే ఎన్నో రచనలు నేడు అవసరమనిన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిల్లా కంటి సూర్యం,కేసముద్రం మండల కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి,డివిజన్ నాయకులు కందాల రంగయ్య తో పాటు సురేష్, సంతోష్, సందీప్‌లు పాల్గొన్నారు.

ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదు కావాలి

నవతెలంగాణ-మరిపెడ



ప్రతి గర్భిణీ స్త్రీ పేరు ప్రభుత్వ దావఖానలో నమోదయ్యే విధంగా ఆశా కార్యకర్తలు కృషి చేయాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందుశ్రీ అన్నారు. మంగ శవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశల 'డే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ పాల్గొని మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖాన లో మొదటి మూడు నెలలో నమోదు అయ్యో విధంగా, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రతి బుధవారం, శనివారాలలో జరిగే పిల్లలకు ఇచ్చే వాక్సిన్ క్రమం తప్ప కుండా ఇచ్చి ప్రతిది ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని. సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో డ్రైడేలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత రాణి, సూపర్‌వైజర్ కృష్ణ, వెంకటేశ్వర్లు సుదర్శన్, శోభ, లక్ష్మి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఉపేంద్ర, సిరి, ఝాన్సీ, సతీష్, సాయిశ్రీ, తరణి ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ పట్టణ కేంద్రంలోని 5వ వార్డ్ దుబ్బతండా, 6వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో పలు సమస్యలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చింద ని సమస్యలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారి ఆదేశాల మేరకు పలు వార్డుల్లో పర్యటించామని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమా రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక వార్డుల్లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ ఇట్టి విషయాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిలతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నాయకులు ధరావత్ సోమన్న, ధరావత్ దేవేందర్, బుక్య తారా సింగ్, మంగళపల్లి యాకయ్య, రిటైర్డ్ సీఐ రామస్వామి, మాజీ వార్డు సభ్యులు మంగళ పెల్లి రమేష్, స్వామి, కృష్ణమూర్తి, మంగళపల్లి ప్రతాప్, వేర్పుల మహేష్, మంగళపల్లి శ్రీనివాస్, కొత్తల యాకయ్య, బానోత్ ప్రవీణ్ త్యాగరాజు, చంద్రయ్య, వెంకన్న, కుంట కొమ్ము యాకయ్య, సతీష్, గణేష్, యాకయ్య అశోక్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాల సాధనకై ఆందోళనలకు సిద్ధం కండి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1276 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మందికి బకాయి పడ్డ వేతనాలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేకుంటే దశలవారీ ఉద్యమాలు చేపడుతామని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం)రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం జూలై 5న కలెక్టర్ కార్యాలయం ముందు, జూలై 11న రాష్ట్ర కమిషనరేట్ ముందు జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతానికి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధికంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీపి వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు, మండల అధ్యక్షులు గుండాల సోమనరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి ప్రమోద్, వెంకన్న, యాకూబ్, రాము, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం పాలనలో పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి..

నవతెలంగాణ-మహబూబాబాద్

.. గత టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ పార్టీ నేతలు, ప్రజలు రైతులు కార్మికుల పై పెట్టిన వివిధ రకాల అక్రమ కేసులన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని సీపీ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కలెక్టరేట్ ర్యాలయ నిర్మాణంలో భూములు తీసుకున్న సాలార్ తండా ఉద్యమ కేసులో భాగంగా మంగళవారం గిరిజన రైతులతో కలిసి కోర్టుకు హాజరైన సందర్భంగా పెరుగు కుమార్, రేషపల్లి నవీన్‌లుమాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ విధ్వంసకర పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులు అన్ని వర్గాల ప్రజలపై నాటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందన్నారు ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన తెలంగాణలో ఉద్యమాలను ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఇష్టారీతిన అణిచివేసి వామపక్ష నేతలు, అన్ని వర్గాల ప్రజలపై కార్మికులపై కేసులు పెట్టి నిర్బంధాన్ని విధించిందన్నారు అయినా ప్రజలందరూ వాటికి భయపడకుండా ఉద్యమాలు నిర్వహించి కేసీఆర్‌ను ఇంటికి పంపించారన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి పోలీస్ శాఖ తో మాట్లాడి అక్రమంగా నాటి ప్రభుత్వంలో పెట్టిన కేసులన్నీ ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాడు నూతన కలెక్టరేట్ ఏర్పాటుకై సాలార్ తండా గిరిజన రైతుల భూములు నాటి ప్రభుత్వం అక్రమంగా లాక్కుంటుంటే ఉద్యమం చేశామన్నారు సీపీ పోరాట ఫలితంగా గిరిజన రైతులకు ఎకరాకు రూ.21 లక్షల నష్టపరిహారం అందించారన్నారు నాటి కేసులో భాగంగా నేడు కోర్టుకు హాజరైనమని తెలిపారు హాజరైన వారిలో శివాజీ మంగ్య బాలు, వీరు సురేందర్, వెంకన్న లున్నారు.

మండలంలో పర్యటించిన జాయింట్ కలెక్టర్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని గ్రామపంచాయతీలలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టోప్పో పర్యటించారు. మండలంలోని బయ్యారం, సంతులాల్ పోడ్ గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. మండలంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్‌ను పరిశీలించారు. సంతులాల్ పోడ్ తండాలో గ్రామపంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన అందిస్తా.. సమస్యల పరిష్కారమే లక్ష్యం..



- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి
- 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కు విశేష స్పందన

నవతెలంగాణ-పెద్దవంగర:

పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజాపాలన అందిస్తానని ఎమ్మెల్యే మామిడాల యశస్విన్రీష రెడ్డి అన్నారు. 'మన ఊరు-మన ఎమ్మెల్యే' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఉప్పరగూడెం, అవుతాపురం, చిట్యాల, బీసీ తండాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, జెడ్పీటీసీ శ్రీరామ్ సుధీర్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్‌లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉప్పెరగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదతో పాటుగా మానసికాభివృద్ధి సొంతం చేసుకోవచ్చునిని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. చెట్లు మనుషులకు ప్రాణవాయువు ను అందిస్తూ, పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. చెట్లు అంతరించిపోతే ఉష్ణోగ్రతలు పెరిగి జీవుల మనుగడకు సమస్యలు ఎదురవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై విధిగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఎల్బీతండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, వైస్ ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజుయాదవ్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శి పాడిశెట్టి సైదులు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, తోటకూరి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు మెట్టు సౌజన్య నగేష్, బానోత్ విజయ, వేముల వెంకన్న, సలిదండి సుధాకర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కలు నాటాలి..

- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నవతెలంగాణ-మరిపెడ

వర్షాలు కురవాలంటే సమృద్ధిగా కురవాలంటే చెట్లను నాటాలని, మానవాళికి ఉపయోగపడే పండ్ల చెట్లు నాటితే మంచిదని, దీని ద్వారా పచ్చదనంతోనే పర్యావరణం సమతుల్యం సాధ్యమని, ప్రతి క్కరూ మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన 75వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అగస్తేశ్వర ఆలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురియాలన్నా మొక్కలు నాటడం అవసరమన్నారు. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా చెట్లను కూడా పెంచాలన్నారు. తద్వార మానవాళికి ప్రాణవాయువు, పశుపక్షాదులకు సైతం నీడ, ఆహారం అందుతుందన్నారు. పండ్ల చెట్లను ఎక్కువగా చింత, నేరేడు వంటి మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వాటి ఎదుగుదలకు, రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మైనార్టీ నాయకులు అఫ్జల్,



స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఇంచార్జి ఎంపీడీవో మార్తి రామారావు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఈఈ ఎస్ఎస్ రామకోటి, డిఈఈ నర్సింగ్ నాయక్, పీఆర్ ఏఈ ధారావత్ శ్రీనివాస్‌నాయక్, సుగుణాకర్, ఏపీవో మంగమ్మ, టీఏ సంతోష్, నరేష్, రాయల రవి, పంచాయతీ కార్యదర్శులు, శ్రీలక్ష్మి, దివ్య, సరిత, శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్లు రాయల రవి, అయినాల మైసయ్య, వివో సంఘాల మహిళలు తీగల లలిత, దూరు సుజాత, చన్న మాధవీలత, ఏకమ్మ, పద్మ, సుజాత, గ్రామ నాయకులు జినక వీరయ్య, ఉపేందర్, నాగరాజు, అలవాల శ్రీనివాస్, యాదగిరి, బోడ రవి, సోమన్న, బాలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై.. ప్రజాభిప్రాయ సేకరణ..



నవతెలంగాణ-నెల్లికుదురు

రైతు భరోసా కార్యక్రమంపై రైతుల అభిప్రాయ సేకరణను సేకరించినట్లు పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవీనవీన్‌రావు, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం రైతు భరోసా పథకంపై సలహాలు సూచనల కొరకై మంగళవారం ఆగ్రామ ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, జెడిఎ శోభన్‌బాబులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లికుదురు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యలో రెవెన్యూ గ్రామాలు బోడ్లాడ, బ్రాహ్మణ కొత్తపల్లి, నెల్లికుదురు, నైనాల, చిన్న నాగారం పరిధిలో ఉన్న గ్రామాల రైతులతో నెల్లికుదురు క్లస్టర్ రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో హాజరు అయినా గ్రామాలకు చెందిన ప్రతి ఒక్క రైతును రైతు భరోసా పథకం మీద వారి యొక్క అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకొని వాటిని రిజిస్టర్‌లో రాసి ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు ఉన్న వారికి రైతు భరోసా కల్పించాలని, మరికొంతమంది రైతులు మాట్లాడుతూ కౌలు తీసుకున్న వారికి కూడా అవకాశం కల్పించాలని నేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది రైతులు 10 ఎకరాల వరకు వ్యవసాయ సాగు చేసే రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు ఈ విధంగా రైతుల నుండి ఒక్కొక్కరిగా రైతు భరోసాపై అభిప్రాయాలు సలహా సూచనలు తీసుకొని రిజిస్టర్‌లో నమోదు చేసుకుందామని తెలిపారు. వీటిని పై అధికారులకు పంపిస్తామన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందాలంటే వ్యవసాయ శాఖ ఆలోచనలు తీసుకొని వ్యవసాయం చేసినట్లయితే మీకు ఎంతో లాభం చేకూరుతదంన్నారు. వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం కోసమే ఈ రైతు వేదికలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఏ సమస్య వచ్చినా మీకు సంబంధించిన ఏఈఓ కు తెలిపినట్లయితే ఆ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బాలాజీనాయక్, మోహన్ మరిపెడ డివిజన్ ఏడిఏ శోభన్ బాబు, నెల్లికుదురు మండల వ్యవసాయ అధికారి రవీందర్, ఏఈఓ ప్రవీణ్, సీఈఓ మందారపు యాదగిరి, సిబ్బంది శ్రీనివాస్ యాకన్న పూర్ణ మహేష్, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి


నవతెలంగాణ-గార్ల:



ప్రస్తుతం వర్షాకాల సీజన్ నేప థ్యంలో ముందస్తు వ్యాధులు ప్రబ లకుండా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రా మాలలో ముందస్తు శానిటేషన్ చర్యలు చేపట్టాలని జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష్ అన్నారు. మండలంలోని ముల్కనూరు పీహెచ్‌సీలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ అంబరీష్ పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్లి దోమలు నిల్వలు లేకుండా శానిటేషన్ చేపట్టాలని, వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం లోని ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్త లపై సిబ్బంది కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారులు సుధీర్ రెడ్డి, కృష్ణార్జున రావు, సక్కుబాయి, శ్రీనివాస్, గోపిచంద్, పురుషోత్తం, శ్రీహరి, నవీన్ కుమార్, ఇస్మాయిల్, రాధాకృష్ణ, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు ఉన్నారు.

ఎస్జీటీలను వెంటనే రిలీవ్ చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర:



బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులను ప్రభుత్వం వెంటనే రిలీవ్ చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయుల బదిలీ చేసినా కూడా వారిని రిలీవ్ చేయకుండా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులు బదిలీ అయినా రిలీవ్ కాకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. డీఎస్సీ నియామకాలు చేపట్టేంతవరకు వేచి చూడకుండా, ప్రభుత్వం తక్షణమే విద్యా వాలంటీర్లను నియమించి, ఎస్జీటీ లను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు.

నేత్ర యూత్ ఆధ్వర్యంలో.. ఆర్థికసాయం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ధోనికల ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా అతనికి నేత్ర యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.5వేలు ఆర్థిక సాయం అంద జేశారు ఈ కార్యక్రమంలో నేత్ర యూత్ సభ్యులు బుడిగె సతీష్, మెరుగు మధు, పుణెం యాకయ్య, భూపతి శ్రీను, బత్తుల రామన్న, జున్నురి వెంకన్న, దోనికేల రమేష్, మహమ్మద్ ఆలీ, దోసపాటి మహేష్, దొనికల శ్రీను సభ్యులు పాల్గొన్నారు.

సునీల్ కుటుంబానికి పరామర్శ..

- సమ్మయ్యగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం కేసముద్రం స్టేషన్ కిష్టాపురానికి చెందిన కొంగర సునీల్ కుటుంబ సభ్యులను చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న సునీల్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. సునీల్ కుటుంబానికి సమ్మయ్యగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం అందజేశారు. సునీల్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీలో సిబ్బందిగా పనిచేస్తున్న సునీల్ తల్లి సౌందర్య, భార్య మమత రాణి, సోదరులు నవీన్, అనిల్ లను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈకార్యక్రమంలో సమ్మయ్యగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, గండి వీరేందర్, కొండేటి కళాధర్, అరుణ, సుభద్ర, అనిత, ఉమ, కవిత, జమున, సుజాత, విజయ, కవిత యాకయ్య, అర్జున్, రమేష్, రామచంద్రు, శ్రీనివాస్, శ్రీను, శ్రీనివాసు, సుధాకర్, నరేష్, మనోజ్, యాకన్న, శ్రీకాంత్, అమ్ములు, చందు, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

అవమానం భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

- భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తేజవతి రాంసింగ్ తండా గ్రామపంచాయతీ నల్లబోడు తండాకు చెందిన భూక్య సోమ అవమానం భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘట మంగళవారం చోటు చేసు కుంది భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మృతుడు సోమాకు అదే తండాకు చెందిన భూక్య శీను అప్పు ఇచ్చాడు. తిరిగి ఇవ్వాలని శ్రీనుతో పాటు భూక్య బాసు, చించావత్ రమేష్, దారావత్ సంతోష్‌లు సోమా ను సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో అవమానించేలా తిడుతూ దాడి చేయగా అట్టి అవమానం భరించలేక పురుగుల మందు తాగి మట్టెవాడకు వెళ్లే రహదారి వద్ద చనిపోయినట్లు పేర్కొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

- ఆలస్యంగా వెలుగులోకి..

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని ఉప్పలపాడు పంచాయతీకి చెందిన లక్ష్మీ నం సింహపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ సమీపంలో వంగూరి మురళి(27) అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు గత మూడు రోజుల క్రితం మత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మ గూడెంలో ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని, గత మూడు రోజులుగా మృతుడు ఇంటికి రాకుండా కనిపించకపోవడంతో మంగళవారం జామాయిల్‌తోటలో ఓ చెట్టుకు ఉరివేసుకొని ఉన్న దశ్యం ఓ మహిళ ద్వారా తెలిసిందని వారు తెలిపారు. మృతుడు తల్లి ఎల్లమ్మ మరణించిన వ్యక్తి తమ కుమారుడేనని నిర్ధారణ చేశారు. తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికి వాడు కాదని, ఎవరో కావాలని చంపి, ఆత్మహత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. దీని పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గూడూరు



ఇటీవల గూడూరు లో లారీ ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ ధనసరి పాపారావు (2018 బ్యాచ్) వారి తోటి సహెూద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన పాపారావు బ్యాచ్ కు చెందిన సిబ్బంది అంతా కలిసి రూ. 2లక్షల 25 వేల విరాళాలు సేకరించి ఆకుటుంబానికి తమ వంతుగా ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్‌డ్ డిపాసిట్ చేశారు. ఈపాలసీకి సంబంధించిన పాస్‌బుక్ ను మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, 2018 బ్యాచ్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-తొర్రూరు



అనునిత్యం ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెలికి తీసే జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం చాలా బాధాకరమని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు. గత ఆరు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి మంగళవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా పోలీస్ సిబ్బంది సైతం మరో రూ.5000 అందజేసి మేముసైతం అంటూ భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిత్యం వార్తలను వెలికితీస్తూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ముందుకు సాగే సురేష్ హఠాన్మరణం చెందడం విచారకరమన్నారు. సురేష్ మృతితో కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, వారికి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని, తమ వంతుగా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వారికి ఎప్పుడూ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంజీనాయక్, రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలో ఆశ కార్యకర్తల పాత్ర కీలకం: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-గూడూరు



వైద్య సేవలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని మహబూబాబాద్ డీఎం హెచ్‌వో కళావతి భాయ్ అన్నారు మం గళవారం మండ లంలోని తీగలవేని గ్రా మంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వి.రాంబాబు అధ్యక్షతన ఆశా డే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన డీఎంహెచ్‌వో ఆశాలకు సంబంధించిన పలు రికార్డులు, వైద్య సిబ్బంది రికార్డులను పరిశీలించారు తదుపరి ఆశా కార్యకర్తలతో సమావేశమయ్యారు. తల్లి పాల ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగు సూచనలు ఇచ్చారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ కాన్పులు జరిగే విధంగా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో టిపిహెచ్ఎస్ మంగమ్మ , నర్సింగ్ ఆఫీసర్, ఉదయశ్రీ , వైద్య సిబ్బంది షాను బేగం, రమేష్ , ఫార్మాసిస్ట్ అమల , యునాని ఫార్మాసిస్ట్ మనోహర్, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లుదాస్ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

ఈనెల 6,7 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో జరిగే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి ఎం.మహేష్ కుమార్ కోరారు. రెండు రోజుల పాటు సంగారెడ్డిలో నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల, మద్దివంచ పాఠశాలలో ఆవిష్కరించి మాట్లాడారు.ఈసమావేశాలలో విద్యా వ్యవస్థలో వస్తున్న సమూల మార్పుపై చర్చించి విద్యార్థి లోకానికి అవగాహన కల్పించి ఉద్యమాలను ఉధృతం చేయడానికి నిర్వహిస్తున్న ఈ సమావేశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు సంజన, మేఘన, దివ్య, కావ్య, కుమారి తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో వనమహోత్సవ కార్యక్రమాలు చేపట్టాలి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్ని గ్రామాల్లో వనమహోత్సవ కార్యక్రమాలు చేపట్టా లని ఎంపీడీఓ శంకర్ తెలిపారు. మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం లో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమం మీద పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకెపి సిఎలు, వివోఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో వనమహెూత్సవం కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో కనీసం 1000 సీడ్ బాల్స్ తయారు చేసి మెగా ప్లాంటేషన్ ను ఈ నెల 5 వ తేదీన ప్రతి గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో, గుట్టల వెంబడి సీడ్ బాల్స్ వేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్ కుమార్, ఐకెపిఏపీఎం టి.సుధాకర్, ఎపిడి,టెక్నికల్ అసిస్టెంట్ లు, ఈ సి తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

అధిక ధరలకు పుస్తకాలను విక్రయిస్తున్న ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, ఏబీ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. మంళవారం మండలంలోని న్యూ విజన్ స్కూల్‌ను సందర్శించారు. ఓగదిలో పాఠ్య పుస్తకాలు నిల్వ చేసి విక్రయిస్తుండడాని అభ్యంతరం వ్యక్తం చేస్తూ విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. అధిక ఫీజుల వసూళు చేయడమే కాకుండా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫారమ్, టైబెల్ట్‌లు విక్రయించొద్దని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినా యాజమాన్యాలు ఇష్టానుసారంగా విక్రయించి విద్యార్థి తల్లిదండ్రులపై భారం మోపుతూ మోసగిస్తున్నాయని ఆరోపించారు. నిబంధనలను అతిక్రమిస్తున్న యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పుస్తకాలు నిల్వ చేసిన గదిని సీఆర్‌పీలు భరత్, శ్రావణ్ పరిశీలించి సీజ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు స్టాలిన్, నరేష్, ప్రశాంత్, వినయ్, శ్రీకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతిభ గల పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మంగళవారం గత మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జీపిఏ సాధించిన పేద విద్యార్థులకు సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ 17సంవత్సరాల క్రితం వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాప్ ఫౌండేషన్ ద్వారా 700కుటుంబాలకు నెలకు 10కిలోల నాణ్యమైన బియ్యం, తల్లి / తండ్రిని కోల్పోయిన అనాథపిల్లలకు వారి చదువులకు ఆటంకం కదలకుండా ఉండేందుకు వారికి పుస్తకాలు, నోట్ బుక్స్, పరీక్ష సామాగ్రి అందిస్తూ పైచదువులను ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందన్నారు. ఇదే క్రమంలో నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలలో గత పదవ తరగతి ఫలితాలలో 10/10 జీపిఏ సాధించిన పేద విద్యార్థులు ధర్మపురి సురేందర్, కందుకూరి అక్షిత్ లను పైచదువులకు ప్రోత్సహించే విధంగా చేరో రూ. 12వేలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర రావు, నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరి శంకర్, మెరుగు ప్రకాష్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

నిరుద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ విజయ్ సాగర్‌కు వర్ధన్నపేట బీజేవైఎం మండల అధ్యక్షులు చెంగల సురేష్, జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్‌లు వినతి పత్రం అందజేశారు.

వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-రాయపర్తి

ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కన గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎస్సై సందీప్ కథనం మేరకు మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన బండి సాయిలు (46) గత సోమవారం పాలకుర్తి మండలం అవుతాపు రంలో చుట్టాల వ్యక్తి చనిపోగా దహన సంస్కారాల కార్యక్రమానికి వెళ్లి తిరుగు ప్రయాణమై స్వగ్రామానికి వెళ్తుండగా పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న గుంతలో పడిపోగా తీవ్ర గాయాలైన సాయిలు మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మృతుడి కుమారుడు బండి హరీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉరి వేసుకుని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని దామరలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై గోదరి రాజకుమార్, స్థానికుల కథనం మేరకు దామరకు చెందిన మంద రాములు (71) ఇంట్లో ఎవరు లేని సమయంలో శాలువాతో ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు చూ సేలోపు చనిపోయి ఉన్నాడు. కుమారుడు మంద రవి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

నవతెలంగాణ-రాయపర్తి

జాబ్ క్యాలెండర్ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల మెజిస్ట్రేట్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్ కు నిరుద్యోగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో నూనె అనిల్, రాపాక ప్రశాంత్, మంచాల సుమన్, జక్కుల సందీప్, రాసల రాకేష్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ యువకుడు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వరంగల్ ఎంజీఎం నుండి హైదరాబాద్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతున్న యువకుడు మంగళవారం మృతి చెందాడు. ఎస్ఐ గోదారి రాజకుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని జీలుగుల గ్రామానికి చెందిన ఇలా సాగరం అభిరామ్ (21) తన స్నేహితుడు కక్కెర్ల అఖిల్ తో కలిసి హుజురాబాద్ కు వెళ్లి వస్తుండగా జూన్ 29న కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపై శాంతినగర్ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. అతనిని 108 వాహనం ద్వారా, వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తీసుకువెళ్లి చికిత్స చేయించగా పరిస్థితి విషమించి మృతిచెందినట్లు వివరించారు. అభిరామ్ తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తహశీల్దార్ ఇక్బాల్‌కు సన్మానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్‌ను మంగళవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ రాష్ట్ర కార్యదర్శి పోలెపాక మధు మాట్లాడుతూ ఇక్బాల్ వరంగల్ మండల ప్రజలకు తహసిల్దారుగా సేవలు అందిస్తూనే మరో ప్రక్క మానవతా దక్పథంతో పేదలకు చిన్నారులకు సహాయం చేయడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో పోలేపాక రాణి, జిల్లా కార్యనిర్వహక అధ్యక్షుడు సౌరం అభిలాష్ జిల్లా కార్యదర్శులు కోగిల సుధాకర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-గీసుగొండ

కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని టెక్స్‌టైల్ పార్కు భూనిర్వాసితులు బూర్గుల యుగేందర్ కొనియాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సీఎం వరంగల్ పర్యటనలో భాగంగా టెక్స్‌టైల్ పార్క్ సందర్శించిన సందర్భంగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి స్పెషల్ జోనుగా అభివృద్ధి పరుస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో భూనిర్వాసిత రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్క్ భూనిర్వాసితుల సంఘం గౌరవ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు మాచపత్రి రాజేందర్, అల్లెపు శ్యాం, రౌతు నాగయ్య, యార వీరారెడ్డి,జన్ను దేవేందర్,జన్ను యాకయ్య, సిహెచ్.నర్సింగరావు, కందగట్ల రాజేందర్, జాజిరెడ్డి, తుమ్మ థామస్‌రెడ్డి, కుసుంబ కిషన్‌రావులు పాల్గొన్నారు.

రైతుల సలహాలు ప్రభుత్వానికి నివేదిస్తాం : డీసీవో





నవతెలంగాణ-చెన్నారావుపేట

రైతుల సలహాలను పలు సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని డిసిఓ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అమీనాబాద్ పిఏసిఎస్ చైర్మన్ మురహరి రవి అధ్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రైతులకు ప్రత్యేక మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించి సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిసిఓ మాట్లాడుతూ రైతుకు ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసాతోపటు రుణమాఫీ ఇవ్వాలని ఆలోచనతో రైతుల సలహాలు సూచనలు తీసుకోవడానికి ప్రతి మండలంలో ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐటీ కట్టే వారికి రైతు భరోసా పథకం నుంచి తొలగించాలని ఆలోచనలతో ప్రభుత్వం ఉందన్నారు. రైతులు ఒక్కో రైతుకు ఏడెకరాల నుంచి పది ఎకరాల వరకు రైతుల భరోసా పథకం ఇవ్వాలని సూచించారని అన్నారు ఈ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ కిరునాయక్, ఏవో శశికాంత్ ఏఈఓ సంపత్ , వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య , అమీనాబాద్ ఎంపిటిసి కడరీసునీతా సాయిలు, మాజీ సర్పంచ్ సిద్ధన రమేష్, డైరెక్టర్లు దొంతర బోయిన కొమ్మలు, ముస్కు ఐలయ్య, మాదారపు నరసయ్య ,బండి స్వరూప మల్లయ్య, మల్లాడి వీరారెడ్డి ,అల్వాల శాంతమ్మ ,అనుముల రవి, భూక్య హుస్సేన్ , మాజీ ఎంపీటీసీ అమ్మ రాజేష్, బండి హరీష్ , సొసైటీ సీఈవో పులి రమేష్,ఎల్లయ్య, అశోక్, కుల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నెక్కొండ : రైతులు సొసైటీలను బలోపేతం చేసుకొవడంతోపాటు సొసైటీ ద్వారా రైతులకు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ మారం రాము, డీసీవో సంజీవరెడ్డి అన్నారు. నెక్కొండ సొసైటీలో మంగళవారం రైతుభరోసాపై అభిప్రాయాలను సేకరణ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్ మారం రాము అధ్యక్షతన నిర్వహించిన సమావేశంకు డీసీవో హాజరై మాట్లాడారు. ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను సేకరించి వాటికి అనుగుణంగా రైతు భరోసాపై ముందుకుసాగాలని నిర్ణయించిందన్నారు. సొసైటీ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ నెక్కొండ సొసైటీలో 1499 మంది రైతులకు సంబంధించి 9.25కోట్ల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు చెప్పారు. అత్యవసర సమావేశానికి 118 మంది రైతులు హాజరుకాగా 5ఎకరాలలోపు వారికి రైతు భరోసా అందించాలని 80మంది రైతులు అభిప్రాయాలను వెల్లడించినట్లు సీఈవో మోడెం సురేశ్ చెప్పారు.

ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ మెండె వెంకన్న, వ్యవసాయాధికారి నాగరాజు, సొసైటీ డైరెక్టర్స్ తాటిపర్తి నాగేంద్రమ్మ, పొరండ్ల రాంచందర్, జంగిలి లక్ష్మి, సింగారపు కమలమ్మ, కొయ్యడ వెంకన్న, తేజావత్ గోపి, రెడ్డబోయిన కుమారస్వామి, సౌరపు శ్రీను, లావుద్య యాకుబ్, రైతులు చల్లా చెన్నకేశవరెడ్డి, తాటిపెల్లి శివకుమార్ తదితరులున్నారు.

నిబంధనలు పాటించని పాఠశాలలను మూసి వేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా
స్పందించిన మండల విద్యాధికారి రవీందర్
శ్రీ చైతన్య పాఠశాలకు నోటీసులు జారీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిబందనలు పాటించని ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలను మూసి వేయాలని కోరుతూ మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి శ్రీచైతన్య పాఠశాల ముందు ధర్నా చేశారు. అనంతరం మండల విద్యాధికారి రవీందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవీందర్ పాఠశాలను సందర్శించి నిబందనలకు విరుద్ధంగా పాఠశాలలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న 8, 9, 10 తరగతుల గదులతో పాటు పాఠశాల యాజమాన్యం పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం మండల విద్యాధికారి రవీందర్ పాఠశాల యాజమాన్యంపై సీరియస్ అయ్యారు. నిబందనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తరగతి గదులను సీజ్ చేసి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఊట్కూరి ప్రణీతగౌడ్, భాషబోయిన సంతోష్‌యాదవ్‌లు మాట్లాడుతూ శ్రీ చైతన్య ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ అనుమతి లేకుండా 8, 9, 10 తరగతులను నడిపిస్తున్నారని మండిపడ్డారు. అనుమతి లేని పాఠశాలల్లో విద్యార్థులు చదువుకొని బయటకు వెళ్లి ఉన్నత చదువులు చదివి ఏదైనా ఉద్యోగం సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలు దుర్భరమౌతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలతో పాటు షూ, టై, బెల్ట్, యూనిఫాం, స్టేషనరీ వంటి వివిధ వస్తువులను అమ్మడమే కాకుండా పాఠశాలకు 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగి ఇంట్లో పాఠ్యపుస్తకాలను నిబందనలకు విరుద్ధంగా నిల్వ చేసి యదేచ్ఛగా క్రయవిక్రయాలు జరుపుతూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా పాఠశాలకు కనీసం, ఫైర్, పొల్యూషన్, క్వాలిఫై టీచర్స్, బస్సుల ఫిట్నెస్ కూడా లేదని తెలిపారు. పాఠశాల బస్సులలో అనుమతికి మించి విద్యార్థుల రవాణ చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య ఇతర ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై దష్టి సారించడంలో విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఇప్పటికైనా స్పందించి జిల్లావ్యాప్తంగా అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల దందాను సైతం నిలిపివేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా నాయకులు ఎస్ మనోజ్, వి నరేష్, ఎం.సందీప్, ఎం.కళ్యాణ్, యు.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి మండల సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నేడు 3న ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్న ట్లు ఎంపీడీఓ శంకర్ మంగళవారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు హాజరు అవుతున్నారని, మండల స్థాయి అధికారులు, ఎంపిటిసిలు అందరు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని దేవిలాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకుడు గుగులోత్ యాకూబ్ కుమారుడు అనారోగ్యంతో ఎంజీఎం లో చికిత్స పొందుతున్న క్రమం లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పరామర్శించి ఆయనకు మనోధైర్యం కల్పించారు. అన్ని విధాల మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.ఆయన వెంట ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు,నాయకులు సముద్రాల మల్లికార్జున్, బూత్ కన్వీనర్ గూగుల్ భాస్కర్,రవి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

నల్లబెల్లం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు



నవతెలంగాణ-ఖానాపురం

అక్రమంగా నల్లబెల్లం నిల్వ ఉంచి చుట్టుపక్కల ప్రాంతాలకు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేసుకొని నిల్వ ఉంచిన నల్ల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ధర్మ రావు పేట గ్రామంలో కొందరు వ్యక్తులు అక్రమంగా నల్ల బెల్లం, పటికను నిల్వ ఉంచి చుట్టుపక్కన గ్రామాలకు నాటు సారా తయారీ నిమిత్తం విక్రయిస్తున్నారనే పక్కా సమాచారంతో ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆయా గ్రామాలలో మంగళవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడులలో అక్రమంగా నిల్వ ఉంచిన 26 బస్తాల నల్ల బెల్లం, 100 కేజీల పటిక ను స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. గూడూరు మండలం లైన్ తండాకు చెందిన భూక్యా నామ, భూక్యా రమేష్ నాటు సారా తయారీ ముడి సరుకులు విక్రయిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ లు రాజన్న, శార్వాణి, సిబ్బంది లింగేశ్వర , వాజిద్, సురేందర్, రామ్మూర్తి, స్వర్ణలత, లోకేష్, నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనరేట్ పరిధిలో ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ వరంగల్ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పలువురు ఇన్‌స్పెక్టర్‌లను బదిలీ చేస్తూ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా వరంగల్ పీసీఆర్‌లో పనిచేస్తున్న ఆర్.సంతోష్‌ను ఆత్మకూరు పీఎస్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. ఆత్మకూర్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్‌ను పరకాల పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. పరకాల పీఎస్ ఎస్‌హెచ్‌ఓ డేవిడ్‌రాజును వరంగల్ వీఆర్‌కు బదిలీ చేశారు. వరంగల్ వీఆర్‌లో ఉన్న బాబులాల్‌ను గీసుగొండ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. గీసుగొండ ఎస్‌హెచ్‌ఓ ఎల్.పవన్‌కుమార్‌ను వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేశారు. వరంగల్ వీఆర్ భరోసా సెంటర్‌లో పనిచేస్తున్న ఎ.సువర్ణను సుబేదారి మహిళా పీఎస్ భరోసా సెంటర్ వరంగల్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. సుబేదారి పీఎస్ భరోసా సెంటర్ వరంగల్ ఎస్‌హెచ్‌ఓ ఎన్.కరుణాకర్‌ను సీసీఆర్‌బీ వరంగల్‌కు బదిలీ చేశారు. వరంగల్ వీఆర్‌లో ఉన్న కె.రామక్రిష్ణను వరంగల్ ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు. వరంగల్ ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్‌ను వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ చేస్తూ వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డీసీఎం వ్యానును ఢీకొన్న కారు


ముగ్గురు వ్యక్తులకు గాయాలు



నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండ నుండి పరకాలకు వెళ్తున్న డీసీఎం వ్యానును అతి వేగంగా వెళుతున్న కారు డీసీఎం వెనుక వైపు ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలైనట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం పరకాల పట్టణానికి చెందిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ సురుగురి రామన్న రోజు వారిగానే మంగళవారం ఉదయం హన్మకొండ నుండి పరకాలకు డిసిఎం వ్యాన్ లో వెళ్తుండగా, కొత్తగట్టు సింగారం స్టేజి సమీపంలో గీసుకొండ నుండి కాలేశ్వరం వెళ్తున్న కారు డ్రైవర్ అతివేగంగా, ఆజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి డీసీఎం వెనుక వైపు ఢీకొన్నాడు. దీంతో కారుకు, డీసీఎం వ్యాను డ్యామేజీ కాగా, కారు డ్రైవర్ అనుగుల రంజిత్ రెడ్డి, అతని తండ్రి సాంబరెడ్డి, కూతురు రచనలకు తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. వ్యాను డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా స్థానికంగా చికిత్స చేయించారు. డీసీఎం డ్రైవర్ రామన్న ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రమోద్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసి కారు డ్రైవర్ రంజిత్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జులై 1 నుండి కొత్త చట్టం అమల్లోకి వచ్చినందున ఇది బిఎన్ఎస్ లో అండర్ సెక్షన్ 281,125(ఏ)మొదటి కేసుగా నమోదయినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ మెంబర్‌గా మామిడాల ఇస్తారీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

లండన్ లోని ప్రతిష్ఠాత్మక రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ కు డాక్టర్ మామిడాల ఇస్తారీ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాయల్ సొసైటీ ఆఫ్ బయాలజీ, లండన్ నుండి ఈ మెయిల్ ద్వారా సమాచారం వచ్చిందని డాక్టర్ ఇస్తారీ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా బయాలజీ విభాగంలో పరిశోధనలు గావించే ప్రొఫెసర్లు దీనికి మెంబర్లుగా ఎన్నికవుతారు. కాకతీయ యూనివర్సిటీ జంతు శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్, ఇస్తారీ రాయల్ సొసైటీ ఆఫ్ బయలాజీ సభ్యునిగా ఎన్నికవడంతో ప్రొఫెసర్లు అభినందించారు.

ఎస్ఎస్‌సీ రీవెరిఫికేషన్‌లో ఆర్బిట్ విద్యార్థినికి 10 జీపీఏ



నవతెలంగాణ-హసన్‌పర్తి

పదవ తరగతి పరీక్షల ఫలితాల రీవెరిఫికేషన్‌లో ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ టెక్నోస్కూల్ విద్యార్థిని ఇ.సింధూరరెడ్డి 10 జీపీఏ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సింధూరరెడ్డికి 9.8 జీపీఏ సాధించినట్లు పదవ తరగతి బోర్డు ఫలితాలలో వెల్లడైందని తెలిపారు. అయితే ఈ విద్యార్థినికి ఆవే ఫలితాల్లో రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోగా అందులో 10 జీపీఏ సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా 10 జీపీఏ సాధించిన సింధూరరెడ్డిని పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్.భగవాన్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ హారికరెడ్డితో పాటు అధ్యాపక సిబ్బంది అభినందించారు.

టీబీసీ ప్రజా సంఘం యూత్ అధ్యక్షుడిగా రామక్రిష్ణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ బీసీ ప్రజా సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ ప్రదర్శన అధ్యక్షుడిగా బైరాన్‌పల్లికి చెందిన రామక్రిష్ణను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ ఉత్తర్వులు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు భరత్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఆవునూరి సతీష్‌లతో పాటు మండల, జిల్లా, రాష్ట్ర నాయకులకు సంగనబోయిన రామక్రిష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్‌గా కృష్ణారెడ్డి

నవతెలంగాణ-వరంగల్

జిడబ్ల్యూఎంసి అడిషనల్ కమిషనర్ అనుసుర్ రషీద్ పదవీ విరమణ పొందిన విషయం విధితమే. ప్రస్తుతం వరంగల్ మహానగరపాలక సంస్థ కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కష్ణా రెడ్డిని అడిషనల్ కమిషనర్ బాధ్యతలను నిర్వహించేం దుకు మంగళవారం కమిషనర్ అశ్విని తానాజీవాకడే ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జిడబ్ల్యూఎంసి సెక్రటరీ విజయలక్ష్మి వ్యక్తిగత కారణాల వల్ల 20 రోజులు సెలవులలో వెళ్ళడం తో ఇన్చార్జి సెక్రెటరీగా వరంగల్ మహా నగరపాలక సంస్థ కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి బాధ్యతలు నిర్వహించుటకు కమిషనర్ అశ్వి ని తానాజీ వాకాడే ఉత్తర్వులు జారీ చేశారు.

జేఎల్ఎం అభ్యర్థులకు పోల్ క్లైంబింగ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉత్తర విద్యుత్ పంపిణీసంస్థ వరంగల్ పరిధిలో గల ఉమ్మడి వరంగల్ ఆపరేషన్ సర్కిల్ జిల్లా నందు జూనియర్ లైన్‌మెన్ నియామకం నోటిఫికేషన్ 01/2018 లో భాగంగా హైకోర్టు ఆదేశాల మేరకు అర్హులైన అభ్యర్థులని విద్యుత్ పోల్ క్లైంబింగ్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఈ కే.వెంకటరమణ తెలిపారు. అభ్యర్థులు విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఈనెల 10న ఉదయం 9 గంటలకు ములుగు రోడ్ లో గల ఉత్తర విద్యుత్ శిక్షణ సంస్థ ఎన్‌టిపిఐలో విధిగా హాజరుకాగలరని కోరారు. అర్హులైన అభ్యర్థులకు ఉత్తరం ద్వారా పరీక్షా తెలియజేయడం జరిగింది. పరీక్షా నిర్వహణ పూర్తి గా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు దళారులను ఆశ్రయించవద్దన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారె రామచందర్ ఇటీవల అనారోగ్య సమస్యతో ఆకాల మరణం చెందగా మంగళవారం దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.7800లు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మాచర్ల పరమేశ్వర్, సంఘం అధ్యక్షుడు గారె బాబు, ప్రధాన కార్యదర్శి గారె సందీప్, ఉపాధ్యక్షులు మధు, నరేష్, ముఖ్య సలహాదారుడు వెంకన్న, సభ్యులు రామకష్ణ, అనిల్, విష్ణు, సుధాకర్, సాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

మూడేండ్ల పాటు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు కోరారు. మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య డిగ్రీ కళాశాల యజమాని జీజుల సాగర్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను విడుదల చేయలేదన్నారు. సకాలంలో విడుదల చేయలేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వేతనాలు ఇవ్వలేని పరిస్థితిని ఎదుర్కొంటూ రోడ్డున పడ్డాల్సిన వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఫీజురీయాంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. కళాశాలల యాజమాన్యాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని 20వ వార్డులో అనారోగ్యంగా రేవల్లి ఉప్పలయ్య (72) మృతి చెందడంతో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితరామకృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలు చేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్, ఈర్ల చిన్ని, శ్రావణ్, సంపత్ , మల్లేష్, రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

అంగడి వద్ద వాహనాల రద్దీతో ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లో ప్రతీ సోమవారం జరిగే అంగడి కి మండలంలోని నలుమూలల నుండి తమ నిత్యావసరాల వస్తువుల కొరకు వస్తూ ఉంటారు. ఈ క్రమంలో అంగడి ప్రాంతమంతా జనంతో నిండి ఉంటుంది. ఈ నేపథ్యంలో అంగడి నిర్వాహకులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వుండటంతో అంగడికి బయట రోడ్డుకు ఇరువైపులా చిరు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో వచ్చిపోయే వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. తొర్రూరు-నర్సంపేట కు వెళ్ళే రహదారి కావడంతో రోడ్డుపై గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇదిలా ఉంటే నిర్వాహకులు మాత్రం తమ లాభార్జనే ధ్యేయంగా పెట్టుకుని అంగడి వేలం లక్షల్లో పాడి వేలం దక్కించుకుని తదుపరి కొన్నిలక్షల్లో సంపాదించుకుంటున్నారు. చిరు వ్యాపారులపై దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి నియంత్రణ చర్యలు తీసుకోవాలని,అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు,రైతులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోడ్డుకు ఇరువైపులా షాపులు నిర్వహిస్తున్నారు. తొర్రూర్ నర్సంపేట కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో రోడ్డుపై గంటల తరబడి వాహనాలు నిలిచిపోయి నానా ఇబ్బందులు పడుతున్నారు.